بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR** Qadian

సంపుటి: 11 సంచిక: 16- 17

www.akhbarbadr.in

సంపాదకులు: హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్,
ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్.

తేది: 16- 23 ఏప్రిల్ 2026 క్రీ, శ. 16 – 23 షహాదత్ 1405 హి, శ.
27 షవ్వాల్ – 05 జుల్ ఖాయిదా 1447 హి,ఖ. వార్షిక చందా: 600/-రూ॥


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَلَقَدۡ کَتَبۡنَا فِی الزَّبُوۡرِ مِنۡۢ بَعۡدِ الذِّکۡرِ اَنَّ الۡاَرۡضَ یَرِثُہَا عِبَادِیَ الصّٰلِحُوۡنَ○

మేము నిశ్చయముగా జబూర్ నందు స్తోత్రము తరువాత ఇట్లు వ్రాసి పెట్టి యుంటిమి. వాగ్దానము చేయబడిన భూమిని నా పవిత్ర దాసులే తప్పక వారసత్వముగా పొందెదరు.

اِنَّ فِیۡ ہٰذَا لَبَلٰغًا لِّقَوۡمٍ عٰبِدِیۡنَ○

ఆరాధించు వారికొరకు దీనిలో నిశ్చయముగా ఒక ముఖ్యమైన సందేశము గలదు.

وَمَاۤ اَرۡسَلۡنٰکَ اِلَّا رَحۡمَۃً لِّلۡعٰلَمِیۡنَ○

మేము నిన్ను ప్రపంచం మొత్తానికి దయాసాగరునిగా పంపితిమి. (అన్బియా :106-108)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు:

## అరబ్బుల వినాశనంను గూర్చిన భవిష్యవాణి.

عَنۡ اُمِّ الۡمُؤۡمِنِیۡنَ زَیۡنَبَ بِنۡتِ جَحۡشٍ رَضِیَ اللّٰہُ عَنۡہَا اَنَّ النَّبِیَّ صَلَّی اللّٰہُ عَلَیۡہِ وَسَلَّمَ دَخَلَ عَلَیۡہَا فَزِعًا یَقُوۡلُ : لَآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَیۡلٌ لِّلۡعَرَبِ مِنۡ شَرٍّ قَدِاقۡتَرَبَ فُتِحَ الۡیَوۡمَ مِنۡ رَدۡمِ یَأۡجُوۡجَ وَمَاۡجُوۡجَ مِثۡلُ ہٰذِہٖ ۔ وَحَلَّقَ بِاِصۡبَعَیۡہِ الۡاِبۡہَامِ وَالَّتِیۡ تَلِیۡہَا فَقُلۡتُ یَا رَسُوۡلَ اللّٰہِ اَنَہۡلِکُ وَفِیۡنَا الصَّالِحُوۡنَ: قَالَ نَعَمۡ اِذَا کَثُرَ الۡخَبَثُ۔ (بخاری کتاب الفتن باب قول النبی ویل للعرب من شر قد اقترب جلد۲ صفحہ ۱۰۴۶)

హజ్రత్ జైనబ్ బిన్త్ జహష్ రజి ఇలా ఉ ల్లేఖించారు. ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆందోళన స్థితిలో వారి వద్దకు వచ్చారు. ఆపై ఇలా అన్నారు. అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యదైవం లేదు. అరబ్‌ల కొరకు వారికి అతి సమీపంనకు చేరుకున్న వారి దుష్టత్వం మరియు దుష్కార్యముల వలన వినాశనం, విపత్కరం సంభవించును. ఈ రోజు యాజూజ్ మరియు మాజూజ్ కొరకు గోడలో ఇంత పరిమాణంలో రంధ్రం పడింది. హుజూర్ (స) (స్పష్టముగా చూపించుటకు ) తమ బొటన వ్రేలు మరియు చూపుడు వ్రేలును కలిపి చూపించారు. అప్పుడు నేను ఇలా విన్నవించుకున్నాను. ఓ అల్లాహ్ ప్రవక్త! (సల్లల్లాహు అలైహి వసల్లం) మాలో పుణ్యాత్ములు, సత్పురుషులు ఉన్నప్పటికి కూడ మేము నాశనమై పోతామా?. అందుకు హుజూర్ (స) ఇలా తెలిపారు. అవును. ఆం దుష్కార్యములు, దుష్టత్వములు పెరిగినచో, అవి సత్కార్యములపై ఆధికత్యను కల్గినచో. (నాశనమైపోతారు).

## వాగ్దానము చేయబడిన భూమిని పవిత్ర దాసులే వారసత్వంగా పొందెదరు.

(ఉపదేశములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం)

సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు:

ఈ సూక్తి ద్వారా తెలియునదేమనగా, వాగ్దానం చేయబడిన భూమి అనగా సిరియాకు చెందిన భూభాగము. ఇది పవిత్ర దాసుల వారసత్వం. నేటికి ఇది ముసల్మానుల ఆధీనంలోనే ఉన్నది. అల్లాహ్ తాలా యరిసుహా అని పేర్కొన్నాడు కాని యమ్‌లికుహా అని పేర్కొనలేదు. దీని ద్వార స్పష్టముగా తెలియునదేమనగా ముసల్మానులే అట్టి భూభాగానికి వారసులుగా కొనసాగుతారు. ఒకవేళ ఏదేని సమయంలో ఈ భూభాగం ఇతరుల ఆధీనంలోకి వెళ్ళినచో అట్టి ఆధీనము, అప్పు తీసుకొను వారు, అప్పు ఇచ్చేవారికి ఒక వస్తువును పూచికత్తుగా ఇచ్చి, దానిపై ఆధీనత్వంను కల్పించి, తరువాత విడిపించునట్లుగా ఉంటుంది. ఇదే అల్లాహ్ తాలా యొక్క భవిష్యవాణి వైభవం. సిరియా దేశపు భూభాగము ప్రవక్తల మాతృభూమి కావున, అల్లాహ్ తాలా అట్టి భూమికి ఇతరులను వారసులుగా చేసి, అపకీర్తి కల్పించాలని చూడడు.

యరిసుహా ఇబాదియ స్వాలిహూన్ తెల్పునదేమనగా, స్వాలిహీన్ యొక్క అర్థం, తక్కువ మోతాదులోనైన సత్పుర్ష ప్రాథమిక సుగుణాలను అలవర్చుకొనుట. అల్లాహ్ తాలా ఖుర్ఆన్ షరీఫ్‌లో విశ్వాసులను మూడు స్థాయిలలోనే విభజించాడు. ప్రాపంచిక భావజాల పరులు, ప్రాపంచిక భావజాలంతో పోరాడు వారు, సత్పుర్షులు. ఇవి విశ్వాసుల మూడు రకాల స్థాయిలు. ఇవి ఇస్లాంలో గలవు. ప్రాపంచిక భావజాల పరులు అనగా, తమ బలహీనతల కారణంగా నేటికి అనేక తప్పిదాలు, పొరపాటులు చేసేవారు. ప్రాపంచిక భావజాలంతో పోరాడు వారు అనగా, మనో వాంచలతో, షైతాన్‌తో పోరాటం చేయువారు. అయితే కొన్నిసార్లు ఆధిక్యతను సాధిస్తారు, కొన్నిసార్లు లొంగిపోతారు. సత్పుర్షులనగా, పై రెండు స్థాయిలను దాటవేస్తూ, నిరంతరం సత్కార్యములను కొనసాగుస్తూ ముందుకు సాగువారు. దృఢసంకల్పం గలవారు. మనోవాంచలను, షైతాన్‌ను ఓడించినవారు. వీరందరిని కూడ ఖుర్ఆన్ షరీఫ్ ముసల్మానులుగానే పేర్కొన్నది.

**(అల్ హకమ్, సంపుటి 6, సంచిక 40, నవంబర్ 10, 1902. పేజీ 7)**

## పవిత్ర దాసులే వాగ్దానం చేయబడిన భూమికి వారసులు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు బనీ ఇస్రాయిల్ అధ్యాయపు 105వ సూక్తి వ్యఖుల్‌నా మిమ్ బఅదిఈ లి బనీ ఇస్రాయీల ఉస్‌కునూల్ అర్జ ఫ ఇజాజాఅ వఅదుల్ ఆఖిరతి జీఇన బికుం లఫీఫ ను విశ్లేషిస్తూ ఇలా తెలిపారు.

ఇచట ఉస్‌కునూల్ అర్జ అనగా ఈజిప్ట్ భూభాగము కాదు. ఎందుకనగా ఈజిప్ట్ భూభాగములో వారు ఎన్నడు నివసించలేదు. ఇచట కిన్ఆన్ అనే దేశ భూభాగమని అర్థం.

అనగా మీకు వాగ్దానం చేయబడిన భూభాగపు దేశం అని అర్థం. ఇచట అల్ అర్జ్ అనగా వాగ్దానం చేయబడిన భూభాగము. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మూసా (అ)పై లభించిన ప్రాధాన్యత ఏమిటనగా, వారికి లభించిన భూభాగము ఈజిప్ట్‌కు ప్రతిరూపముగా లభించనది. ఈజిప్ట్ లభించలేదు. హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తమ జన్మస్థలం లభించినది. ఆ తరువాత శత్రు రాజ్య భూభాగం కూడ లభించినది. ఫ ఇజాజాఅ వఅదుల్ ఆఖిరతి అనగా ఇప్పుడు మీరు కిన్ఆన్‌కు వెళ్ళండి. కాని కొంత కాలం తరువాత మీరు ఆ దేశాన్ని వీడవలసి ఉంటుంది. మరల అల్లాహ్ మిమ్ములను తిరిగి తీసుకవచ్చును. **(11వ పేజీలో చదువుము)**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హాందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ కొరకు ప్రత్యేముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్‌కు ఆరోగ్య వంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయ సాధనాలను సమకూర్చు గాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! (ఆమీన్)

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బార్ బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

సంపాదకీయం: لَا اِلٰہَ اِلَّا اللّٰہُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰہِ

# దైవవాణుల ఆధారముగా న్యాయనిర్ణేత, ధర్మబద్ధుడి తీర్మాణాలు.

సయ్యదినా హ్రజత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఇమాం మహ్ది, మసీహ్ మౌవూద్‌ను గూర్చి భవిష్యవాణి చేస్తూ ఇలా తెలిపారు. అతడు ఈ సమాజంలో న్యాయనిర్ణేత, ధర్మబద్ధుడిగా అవతరించును. అట్టి హదీస్‌కు చెందిన పదాలు ఈ విధముగా గలవు.

يُوشِكُ مَنْ عَاشَ مِنْكُمْ أَنْ يَلْقَى عِيسَى ابْنَ مَرْيَمَ إِمَامًا مَهْدِيًّا وَحَكَمًا عَدْلًا، فَيَكْسِرَ الصَّلِيبَ، وَيَقْتُلَ الْخِنْزِيرَ

(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 2, పేజి 411, ప్రచురణ ఈజిప్ట్, కథనం హ్రజత్ అబూహురైరహ్ రజి)

అనగా, అతీ సమీపంలోనే మీలో ప్రాణాలతో ఉన్నవారు మరియమ్మ కుమారుడైన ఏసును కలుసుకుంటారు. అతడు ఇమాం మహ్ది మరియు న్యాయ నిర్ణేత, ధర్మబద్ధుడిగా అవతరించును. సమాజంలో ఉన్నటు వంటి విభేదాలను పరిష్కరించును. సిలువను కూల్చివేయును, పందును వదించును.

పైన పేర్కొనబడిన హదీస్‌లో తెల్పినట్లుగా వాగ్దాత మసీహ్ న్యాయ నిర్ణేత, ధర్మబద్ధుడు అవును. దీని స్పష్టమైన అర్థమేమనగా, వారి కాలంలో ముసల్మానులు అనేక వర్గాలుగా విభజించబడుతారు. వారి మధ్యలో తీవ్రమైన విభేదాలు ఏర్పడుతాయి. ఉలమాలు కూడ వారి విభేదాలను పరిష్కరించలేని స్థాయి మేరకు ముసల్మానులు ఇస్లామీయ సిద్ధాంతాలను, ఆదేశాలను అర్థం చేసుకోవడంలో తప్పిదాలకు పాల్పడుదురు. అప్పుడు ఇమాం మహ్ది అల్లాహ్ ప్రతినిధిగా దైవవాణిల ఆధారంగా వారి విభేదాలన్నింటిని పరిష్కరించును.

సయ్యదినా హ్రజత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని గారిని అల్లాహ్ తాలా ఇమాం మహ్ది మరియు వాగ్దాత మసీహ్‌గా నిర్ణయిస్తూ, న్యాయనిర్ణేత, ధర్మబద్ధుడి స్థాయిలో నిలబెట్టిన సమయానికి కూడ ముసల్మానులలో పరస్పరం ఏర్పడిన విభేదాల కారణంగా సాధారణ ప్రజలే కాకుండా ఉలమాలు కూడ తలలు బాదుకోవడం ప్రారంభించారు. తాము ఏర్పర్చుకున్న స్వీయ సిద్ధాంతాలను వదిలి వేయుటకు బదులుగా, ఒకరు మరొకరికి అర్థమయ్యేలా బోధించుటకు బదులుగా, ముసల్మానులుగా పిలువబడే వారే ముసల్మానులతో ఖడ్గపు యుద్ధం చేయుటలో లీనమైపోయారు. నేటికి కూడ చిన్న చిన్న విషయాలలో ఒకరు మరొకరిని మతభ్రష్టులుగా ప్రకటించుకుంటూ తలలు నరుక్కొవడం చేస్తున్నారు. మసీహ్‌ని స్వీకరించని వారి పరిస్థితి నేటికి ఇలాగే ఉన్నది.

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ తాలా ఆదేశానుసారంగా, దైవవాణుల ఆధారంగా చేసిన పరిష్కారములను గూర్చి ప్రస్తావించడానికి ముందు , ముసల్మానులలో వ్యాపించినటువంటి వారిలోని కొన్ని తప్పుడు సిద్ధాంతాలను గూర్చి ప్రస్తావించుతాను. ఆయా తప్పుడు సిద్ధాంతాలను హ్రజత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం గారు పరిష్కరించారు.

(1) క్రైస్తవుల ప్రభావం వలన ముసల్మానులలో ఖుర్‌ఆన్, అహదీస్‌లకు వ్యతిరేకముగా ఒక సిద్ధాంతం వ్యాపించింది. అదేమనగా, ఏసుక్రిస్తూ శరీరంతో పాటు సజీవంగా ఆకాశానికి వెళ్ళిపోయాడు. అతడే మరల ముసల్మానుల సంస్కర్ణ కొరకు ఆకాశం నుండి శరీరంతో పాటు క్రిందికి దిగును. కాని అల్లాహ్ తాలా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఖుర్‌ఆన్ కరీం ద్వారా 30 ఆధారాలను చూపుతు తెలిపిన విషయమేమనగా, ఏసుక్రిస్తును అల్లాహ్ తాలా సిలువపై నుండి ప్రాణాలతో కాపాడినాడు. ఆ తరువాత వారు తప్పిపోయిన ఇస్రాయీలీల సంతతిని వెదుకుతూ ప్రస్థానం చేశారు. 120 సం॥ వయస్సులో వారు కాశ్మీర్‌లోని మృతి చెందారు. శ్రీనగర్‌లోని కానియార్‌కు చెందిన వీధిలో వారి సమాధి ఉన్నది. నేడు కేవలం ముస్లిం మేధావులే కాకుండా, ఇతర మతాలకు చెందన మేధావులు, రిసర్చ్ స్కాలర్స్‌లు కూడ ఏసుక్రిస్తూ మృతి చెందినట్లు నిరూపిస్తున్నారు. ఏసుక్రీస్తూ కాశ్మీర్ వైపు ప్రస్థానం చేసినట్లు నిరూపించబడిన పరిశోధనలు కూడ ప్రచురించబడడం జరిగింది.

హ్రజత్ ఏసుక్రిస్తూ మృతితో వారు ఏసుక్రిస్తూ దేవుడు, దేవుని కుమారుడు అనే క్రైస్తవుల తప్పుడు సిద్ధాంతాన్ని తునాతునకలు చేశారు. అదే విధముగా ఏసుక్రిస్తూ శరీరంతో పాటు ఆకాశానికి వెళ్ళినాడు, అట్టి శరీరంతోనే తిరిగి ఆకాశం నుండి క్రిందికి దిగుతాడు అని విశ్వసించే ముసల్మానుల సిద్ధాంతాన్ని కూడ తప్పుడు సిద్ధాంతం అని నిరూపించారు. ఇలాంటి అద్భుత సత్యమును ప్రకటించిన తరువాత నేడు ముసల్మానులు మరియు క్రైస్తవులకు చెందిన మేధావులు, అహ్మదియ్యత్ అనగా నిజమైన ఇస్లాంను విశ్వసించుతున్నారు. ఎవరికైతే ఇట్టి విశ్వాసపు భాగ్యం లభించలేదో వారు మసీహ్ మౌవూద్ ఆగమనపు సిద్ధాంతను దిక్కరిస్తూ, మసీహ్ మౌవూద్ ఆగమనాన్ని కేవలం కట్టుకథగా చిత్రీకరిస్తున్నారు. అంతేగాకా ఖుర్‌ఆన్ మరియు హదీస్‌లనే కాకుండా మసీహ్ మౌవూద్, ఇమాం మహ్ది ఆగమనం కోసం ఎదురు చూస్తున్న మరియు దైవవాణుల ఆధారముగా వారిని అవతరణను గూర్చి సమాచారం ఇస్తున్న వేలాది మంది మహాపురుషులను కూడ అసత్యులను చేస్తున్నారు.

(2) ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం చిట్టచివరి ప్రవక్త. వారి తరువాత ఇక ప్రళయకాలం వరకు ఎలాంటి ప్రవక్త అవతరించడు. ముస్లిం సమాజకుడైన కూడ అవతరించడు అనే తప్పుడు సిద్ధాంతం ముసల్మానులలో వ్యాపించినది.

కాని హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఖుర్‌ఆన్ కరీం ఆధారముగా, ప్రవక్తుత్వం అనేది ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజీకుల కొరకు ప్రత్యేకించబడి, అల్లాహ్ తాలా వైపు నుండి లభించునట్టి ఒక అత్యున్నతమైన స్థానమని నిరూపించారు. ఆపై మరల ఇలా తెలిపారు. నిజానికి నేను కూడ ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రియ శిష్యుడిని. కావున ఆ శిష్యరికపు శుభముల వలనే అల్లాహ్ తాలా నాకు ప్రవక్తుత్వ మరియు తన సంభాషణ పరంపరతో అనుగ్రహించాడు అని తెలిపారు.

హ్రజత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ముసల్మానులకు వారి ఇట్టి తప్పిదమును గూర్చి కూడ తెలియజేశారు. వారు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం చిట్టచివరి ప్రవక్త అని, వారి తరువాత ఎలాంటి ప్రవక్త అవతరించడు అనే సిద్ధాంతాన్ని కల్గియున్నప్పటికి కూడ మరల ఇస్రాయీలీలకు చెందిన ప్రవక్త అయినా ఏసుక్రీస్తు ముహమ్మదియ్య సమాజంలో ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ప్రవక్తగా వచ్చునని నమ్ముచున్నారు. నిజానికి హుజూర్ (స) సమాజంలో, హుజూర్ (స) అడుగుజాడలో, శిష్యరికంలో వచ్చిన ప్రవక్తను తిరస్కరిస్తూ వీరు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అవమానపరుస్తున్నారు. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇలా తెలిపారు.

“ ఒకవేళ నేను ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజానికి చెందినవాడిని కానిచో, హుజూర్ (స)ను అనుసరించనిచో, ప్రపంచంలో ఉన్నటు వంటి పర్వతాలకు సమానంగా నా సత్కార్యాములు ఉన్నప్పటికి నేను ఎన్నడు ఈ దైవ సంభాషణల పరంపర భాగ్యాన్ని ఎన్నడు పొందేవాడిని కాను. ఎందుకనగా నేడు ముహమ్మద్ ప్రవక్త (స) గారి ప్రవక్తుత్వం తప్ప మిగిలిన ప్రవక్తుత్వంలన్నియు మూసివేయబడ్డాయి. ధర్మశాస్త్రపు ప్రవక్తుత్వపు ప్రవక్త ఇకపై అవతరించడు. ధర్మశాస్త్రపు రహిత ప్రవక్త అవతరించవచ్చును. కాని అతడు ముహమ్మదియ్య సమాజానికి చెందినవాడై ఉండవలెను.”

**(తజల్లియాతే ఇలాహీ, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పేజి 411-412)**

అల్ హందులిల్లాహ్ గత 125 సంవత్సరాల కాలంలో లక్షలాది ప్రజలు తమ తప్పిదాన్ని సరిదిద్దుకుంటూ హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించారు. చివరికి గొప్ప గొప్ప అరబ్ స్కాలర్స్‌కూడ వారిపై వారి తప్పిదము బహిర్గతమైనప్పుడు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి ప్రియ శిష్యుడిపై దరూద్ షరీఫ్ పఠిస్తున్నారు.

(3) ఖుర్‌ఆన్ మరియు అహదీస్‌లకు భిన్నముగా ముసల్మానులలో వ్యాపించిన మరొక తప్పుడు సిద్ధాంతమేమనగా ఖడ్గపు జిహాద్ నేడు కూడ ధర్మబద్ధమే. కావున అవరించునట్టి ఇమాం మహ్ది ఖగ్డాన్ని చేతపట్టుకోని ఇస్లాంను వ్యాపింప జేయును. ఈ క్రమంలో హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇమాం మహ్ది మరియు మసీహ్ మౌవూద్ ను గూర్చి వారి కాలంలో ఖడ్గపు జిహాద్ రద్దు చేయబడుతుందని ఎంతో స్పష్టముగా తెలియజేశారు. ఈ విషయం బుఖారికి చెందిన హదీస్‌లో గలదు. మసీహ్ మౌవూద్ అవతరించినప్పుడు, “ యజఉల్ హర్బ్ ” చేయును. అనగా మసీహ్ మౌవూద్ యుద్ధానికి స్వస్తి పలుకును. మరొక హదీస్‌లో ఇలా గలదు. “వలయజఅన్నల్ జిజ్‌యత ” అనగా జిజియాను కూడ రద్దు చేయుదురు. (ముస్లిం)

హ్రజత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా నన్ను నేటి కాలానికి ఇమాం మహ్ది మరియు మసీహ్ మౌవూద్ గా అవతరింపజేశాడు. నేటి కాలంలో ఖడ్గపు జిహాద్‌ను ఖండించడం జరుగుతుంది. వారు (అ) ఇలా తెలిపారు.

ఓ ఇస్లాం ఉలమాలారా మరియు మౌల్వీలారా! నా మాటను వినండి. నేను సత్యం పలుకుతున్నాను. ఇది జిహాద్ సమయం కాదు. పవిత్రమైన దైవ ప్రవక్త పట్ల అవిధేయతను చూపకండి. రావలసినటు వంటి మసీహ్ మౌవూద్ అవతరించాడు. ఖడ్గపు మరియు రక్తపాతాన్ని సృష్టించునట్టి మతపరమైన యుద్ధాల నుండి ఇకపై దూరంగా ఉండండి అని కూడ వారు ఆదేశించారు. నేడు కూడ రక్తపాతం నుండి దూరంగా ఉండకపోవడం, మంచి ఉపోద్ఘాతాల నుండి ముఖం త్రిప్పుకోవడం ఇస్లాం పద్దతి కాదు. నన్ను స్వీకరించిన వారు ఇట్టి మంచి ఉపోద్ఘాతాల నుండి ముఖం త్రిప్పుకోకుండా ఉంటారు. పైగా ఆయా విధానాలను చెడుగా మరియు దైవాక్రోషానికి కారణమని భావిస్తారు. ”

**(గవర్నమెంట్ అంగ్రేజి అవుర్ జిహాద్)**

మరల ఇలా తెలిపారు. “మసీహ్ మౌవూద్ అవతరించిన తరువాత జిహాద్ నుండి దూరంగా ఉండడం ప్రతి ఒక్క ముసల్మానుడి బాధ్యత. (11 వ పేజిలో)

# జుమా ప్రసంగము

"సత్యవంతులు పరీక్షల సమయంలో కూడా స్థిరంగా ఉంటారు, మరియు అంతిమంగా దేవుడే వారికి అండగా ఉంటాడని వారికి తెలుసు. ఇంతటి పరిపూర్ణమైన స్నేహితులు ఉన్నందుకు సర్వశక్తిమంతుడైన దేవునికి కృతజ్ఞతతో ఉన్నప్పటికీ, ఈ వినయవంతుడు దృఢంగా నమ్ముతున్నదేమిటంటే, ఒక్క వ్యక్తి కూడా నాతో మిగలక పోయినా, అందరూ నన్ను విడిచిపెట్టి తమ దారిలో తాము వెళ్ళిపోయినా, నాకు భయం లేదు. సర్వశక్తిమంతుడైన దేవుడు నాతో ఉన్నాడని నాకు తెలుసు."

---

"హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అత్యంత ప్రియమైన వాడు సర్వశక్తిమంతుడైన అల్లాహ్. అది వారి శరీరం మరియు ఆత్మలోని ప్రతి అణువులోనూ ప్రవహించి, వారి ప్రతి మాటలో, చేతలో అన్ని వేళలా వ్యక్తమయ్యేది. ప్రార్థన కోసం నిర్దేశించిన సమయాలు కానప్పుడు కూడా, వారు తన దయామయుడైన ప్రభువును తీవ్రమైన వేదనతో, ఆరాటంతో పిలవడం నేను విన్నాను."

---

"నాకు డల్హౌసీకి వెళ్ళే అవకాశం కల్గినపుడు అక్కడ పచ్చని కొండ మైదానాలను, ప్రవహించే సెలయేళ్లను వీక్షించినపుడు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పట్ల స్తుతిభావం నాలో అప్రయత్నంగా ఉప్పొంగేది. ఆరాధనలో నేను ఒక విశేషమైన ఆనందాన్ని అనుభవించేవాడిని. ఆ ప్రదేశం ఏకాంత సాధనకు ఒక అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తుందని కూడా నేను గమనించేవాడిని."

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 02 జనవరి 2026, (02 సులహ్ 1405 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

గత ప్రసంగంలో, దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) మరియు అల్లాహ్ పట్ల వారికున్న ప్రేమ ఆదర్శం గురించి కొంత ప్రస్తావించబడింది. ఈ యుగంలో, వారి నిజమైన సేవకుని చర్యలలో, అంటే తన ప్రభువుకు సంపూర్ణ విధేయత చూపడం మరియు ఆయనను అనుసరించడం ద్వారా, అదే దైవిక ప్రేమ యొక్క ప్రతిబింబాన్ని మనం చూస్తున్నాము. ఈ ఉదాహరణలు ఈనాటికీ ఉన్నాయి. అంటే, అల్లాహ్ పట్ల వారికున్న ప్రేమ యొక్క ఉన్నత ప్రమాణాలు, దాని ఫలితంగా వారికి ప్రసాదించబడిన దైవిక అనుగ్రహాలు మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పట్ల వారికున్న ప్రగాఢమైన ప్రేమ వారి చుట్టూ ఉన్న ప్రజలచే అనుభూతి చెందబడ్డాయి.

అయితే, మిగిలిన సంఘటనలను వివరించడానికి ముందు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వయంగా చెప్పిన మాటలలోని ఈ ప్రేమను నేను ప్రస్తావిస్తాను. ఒక చోట వారు (అ) ఇలా పేర్కొన్నారు:

"నా ఏ ప్రత్యేక చర్య ఈ దైవిక అనుగ్రహానికి కారణమైందో నేను వర్ణించలేను. స్వభావరీత్యా, నా హృదయం సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వైపు విధేయతతో కూడిన ఒక ఆకర్షణను కలిగి ఉందని నా అంతరంగంలో నేను భావిస్తున్నాను; ఆ ఆకర్షణను ఏదీ నిరోధించలేదు. అందువల్ల, ఇది పూర్తిగా ఆయన అనుగ్రహమే. సర్వోన్నతుడైన అల్లాహ్ నాకు ప్రసాదించిన అనుగ్రహాలలో ఇది ఒకటి." (కితాబ్-ఉల్-బరియ్య, రూహాని ఖజాయిన్, సంపుటి 13, పుటలు 195-196, ఫుట్‌నోట్)

నేను గత ఉపన్యాసంలో కూడా చెప్పినట్లుగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనేక సందర్భాలలో ఇలా వ్యక్తపరిచారు: తాను అల్లాహ్ యొక్క ప్రియమైన మరియు ఆత్మీయ ప్రవక్త అయిన దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)కు పరిపూర్ణ అనుచరుడుగా మరియు గాఢంగా ప్రేమించినవాడు కావడం వలనే ఇదంతా తనకు ప్రసాదించబడింది. దాని ఫలితంగా, అల్లాహ్ ప్రేమ ద్వారాలు వారి కోసం తెరుచుకుంటూనే ఉన్నాయి, మరియు దానిపై వారికి లోతైన అవగాహన ప్రసాదించబడింది. ఆ తర్వాత, అల్లాహ్ ఆశీర్వాదాల వర్షం వారిపై కురుస్తూనే ఉంది.

ఈ అంతర్గత ఆధ్యాత్మిక స్థితిని మరియు వారి ఆశీర్వాద జీవితాన్ని వివరిస్తూ, హజ్రత్ షేక్ యాకూబ్ అలీ సాహిబ్ ఇర్ఫానీ రజి ఒక ప్రదేశంలో ఇలా వ్రాశారు:

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా వ్రాసారు.

" అల్ మసాజిదు మకాని వస్సాలిహూన ఇఖ్వాని వ జిక్రుల్లాహి మాలి వ ఖల్‌ఖుల్లాహి అయాలి. "

అనగా "మసీదులు నా నివాసం, నీతిమంతులు నా సోదరులు, అల్లాహ్ స్మరణే నా సంపద, అల్లాహ్ సృష్టే నా కుటుంబం. (సిరాత్ హజ్రత్ మసీహ్-ఎ-మౌవూద్ (అ), షేఖ్ యాకూబ్ అలీ ఇర్ఫాని రజి. సంపుటి 3, పుట 402)

అంటే, హుజూర్ (అ) పేర్కొన్న ప్రతిదీ పూర్తిగా సర్వోన్నతుడైన అల్లాహ్ చుట్టూనే తిరిగింది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇలా పేర్కొన్నారు:

"నా భార్య, నా పిల్లలు, లేదా నా స్నేహితులు ఎవరైనా సరే, నేను ప్రతి ఒక్కరినీ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కొరకు ప్రేమిస్తాను. ప్రతి ఒక్కరితో నా సంబంధం సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కొరకే." (మల్ఫూజాత్, సంపుటి 2, పుట 184)

ఈ బోధనను సర్వోన్నతుడైన అల్లాహ్‌యే ఇచ్చాడు మరియు దీనినే దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) ప్రకటించి, వ్యాప్తి చేయమని ఆదేశించారు. ఈ యుగంలో ఈ బోధన యొక్క గొప్ప ప్రాచుర్యం, దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)కు సంపూర్ణ విధేయత మరియు అనుసరణలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఆచరణాత్మక ఉదాహరణల ద్వారా కనిపిస్తుంది.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇలా పేర్కొన్నారు:

"సత్యవంతులు పరీక్షల సమయంలో కూడా స్థిరంగా ఉంటారు, మరియు అంతిమంగా దేవుడే వారికి అండగా ఉంటాడని వారికి తెలుసు. ఇంతటి పరిపూర్ణమైన స్నేహితులు ఉన్నందుకు సర్వశక్తిమంతుడైన దేవునికి కృతజ్ఞతతో ఉన్నప్పటికీ, ఈ వినయవంతుడు దృఢంగా నమ్ముతున్నదేమిటంటే, ఒక్క వ్యక్తి కూడా నాతో మిగలక పోయినా, అందరూ నన్ను విడిచిపెట్టి తమ దారిలో తాము వెళ్ళిపోయినా, నాకు భయం లేదు. సర్వశక్తిమంతుడైన దేవుడు నాతో ఉన్నాడని నాకు తెలుసు. నేను నలిగిపోయి, తొక్కబడి, ఒక రేణువు కన్నా అల్పమైనవాడిగా మారిపోయినా, మరియు అన్ని వైపుల నుండి హింస, దూషణ, శాపాలను ఎదుర్కొన్నప్పటికీ, అంతిమంగా నేనే విజయం సాధిస్తాను. నాతో ఉన్నవారు తప్ప నన్ను నిజంగా ఎవ్వరూ ఎరుగరు. నేను ఎన్నటికీ నాశనం కాలేను. నా శత్రువుల ప్రయత్నాలు వ్యర్థం, మరియు అసూయపరుల తంత్రాలు నిష్ఫలం.

ఓ అవివేకులారా, గ్రుడ్డివారలారా! నా కంటే ముందు ఏ సత్యవంతుడు నాశనమయ్యాడని, నేను నాశనం నాశనమవుతాను?. ఏ నిజమైన మరియు నమ్మకమైన సేవకుడిని దేవుడు అవమానపరిచి నాశనం చేశాడని అతడు నన్ను నాశనం చేయును?. ఈ విషయాన్ని నిశ్చయంగా గుర్తుంచుకోండి మరియు శ్రద్ధగా వినండి: నా ఆత్మ నశించిపోయేది కాదు, మరియు నా స్వభావపు మూలాల్లోనే వైఫల్యమనే అంశమే లేదు. పర్వతాలు కూడా అల్పమైనవిగా అనిపించేంతటి ధైర్యం మరియు సత్యసంధత నాకు ప్రసాదించబడ్డాయి. నేను ఎవరినీ లెక్కచేయను. నేను ఒంటరిగా ఉన్నాను, మరియు ఒంటరిగా ఉన్నందుకు నేను బాధపడలేదు. దేవుడు నన్ను ఎప్పుడైనా విడిచిపెడతాడా? ఆయన నన్ను ఎన్నటికీ విడిచిపెట్టడు. ఆయన నన్ను ఎప్పుడైనా నాశనం చేస్తాడా? ఆయన నన్ను ఎన్నటికీ నాశనం చేయడు. నా శత్రువులు అవమానానికి గురవుతారు, అసూయపరులు సిగ్గుపడతారు, మరియు దేవుడు తన సేవకునికి ప్రతి రంగంలోనూ విజయాన్ని ప్రసాదిస్తాడు. నేను ఆయనతో ఉన్నాను, ఆయన నాతో ఉన్నాడు. మా బంధాన్ని ఏది తెంచలేదు. ఆయన గౌరవం

మరియు మహోన్నతాల సాక్షిగా నేను ప్రమాణం చేస్తున్నాను: ఈ లోకంలో గానీ, పరలోకంలో గానీ, ఆయన మతం యొక్క గొప్పతనం వ్యక్తమవడం, ఆయన వైభవం ప్రకాశించడం మరియు ఆయన ఆధిపత్యం సుస్థిరమవడం కంటే నాకు ప్రియమైనది మరొకటి లేదు."ఆయన కృపతో, నేను ఏ పరీక్షకూ భయపడను. ఒకటి కాదు, కోటి పరీక్షలు ఎదురైనా సరే. పరీక్షల రణరంగంలోనూ, కష్టాల అరణ్యంలోనూ నాకు బలం ప్రసాదించబడింది."

అప్పుడు, పర్షియన్ భాషలో ఒక ద్విపద రూపంలో వారు ఈ భావాన్ని ఇలా వ్యక్తం చేశారు:

"مَن نہ آنستم کہ روزِ جنگ بینی پشتِ مَن
آں منم کاندر میانِ خاک وخوں بینی سرے"

" యుద్ధం జరిగే రోజున మీరు నా వీపును చూడలేరు. అనగా నేను పారిపోయేవాడిని కాదు. దుమ్ము ధూళి మరియు రక్తపు మడుగుల నడుమ నా శిరస్సును మీరు చూసెదరు. అనగా నేను అట్టి విరోచితుడిని "

మరల వారు మనతో ఇలా అన్నారు: "సర్వశక్తిమంతుడైన దేవుని ప్రేమలో నా స్థితి ఇదే. కాబట్టి సమాజం (జమాత్) వారిని ఉద్దేశించి ఇలా తెలిపారు. ఎవరైనా నా అడుగుజాడల్లో నడవడానికి ఇష్టపడకపోతే, వారు నన్ను విడిచిపెట్టి వేరుపడవచ్చు. కష్టాలు నిశ్చయంగా వస్తాయి. నా ముందు ఇంకా ఎటువంటి భయంకరమైన అరణ్యాలు, ముళ్ళతో నిండిన లోయలు ఉన్నాయో, నేను ఇంకా వేటిని దాటి వెళ్లాలో నాకు తెలియదు." మరల ఇలా అన్నారు: "భూకంపాలకు మేము భయపడగలమా? సర్వశక్తిమంతుడైన దేవుని మార్గంలో వచ్చే పరీక్షలకు మేము జడిసిపోగలమా? మా ప్రియమైన దేవుడు పంపే ఏ పరీక్ష నుండైనా మేము ఎప్పుడైనా మమ్మల్ని వేరు చేసుకోగలమా? మేము ఎప్పటికీ అలా చేయలేము."
(అన్వరుల్ ఇస్లాం, రూహానీ ఖజాయిన్, సంపుటి 9, పుటలు 23-24)

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ (ర.అ.) ఒక వృత్తాంతాన్ని ఉటంకిస్తూ, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పట్ల ప్రేమను మరియు ఆయన ధర్మం కోసం త్యాగం చేసే ఉత్సాహాన్ని ప్రస్తావిస్తూ ఇలా పేర్కొన్నారు: "మౌల్వీ సర్వర్ షా సాహిబ్ నాతో ఇలా వివరించారు: గురుదాస్‌పూర్‌లో కరం దిన్‌తో సంబంధించిన వ్యాజ్యం (కేసు) నడుస్తున్న రోజుల్లో, న్యాయమూర్తి తదుపరి విచారణకు ఒక తేదీని నిర్ణయించినప్పుడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స.) ఖాదియాన్‌లో ఉన్నారు. "అప్పుడు, విచారణ తేదీకి రెండు రోజుల ముందు, హుజూర్ (అ.స.) నన్ను గురుదాస్‌పూర్‌కు పంపారు. రాబోయే విచారణలో సమర్పించాల్సిన కొన్ని ఆధారాలను సేకరించి సిద్ధం చేయడానికి నేను అక్కడికి వెళ్లాల్సి ఉంది. హుజూర్ (అ.స.) నాతో పాటు షేక్ హమీద్ అలీని మరియు వంటవాడైన అబ్దుర్ రహీమ్‌ను కూడా గురుదాస్‌పూర్‌కు పంపారు. "మేము గురుదాస్‌పూర్‌లోని ఆ ఇంటికి చేరుకున్నప్పుడు, దివంగత డాక్టర్ ముహమ్మద్ ఇస్మాయిల్ ఖాన్ సాహిబ్‌ను (ఆయన అప్పుడు పై అంతస్తులో ఉన్నారు) కింద నుండి పిలిచాము; ఆయన కిందకు వచ్చి తలుపు తీయాలని కోరాము. ఆ సమయంలో డాక్టర్ గారు ఆ ఇంటి పై అంతస్తులో బస చేస్తున్నారు. మేము పిలవగానే, డాక్టర్ గారు అదుపు చేసుకోలేనంతగా ఏడవడం మరియు గట్టిగా అరవడం మొదలుపెట్టారు. మేము అనేకసార్లు పిలిచాము, కానీ ఆయన అదే విధంగా ఏడుస్తూనే ఉన్నారు. "చివరకు, కొంతసేపటి తర్వాత, ఆయన తన కన్నీళ్లను తుడుచుకుంటూ కిందకు వచ్చారు. మేము అందుకు కారణం అడిగినప్పుడు, ఆయన ఇలా చెప్పారు: 'ముహమ్మద్ హుస్సేన్ మున్షీ నా వద్దకు వచ్చాడు.' (అతను కోర్టులో ఒక గుమస్తా, అహ్మదీయేతరుడు). మౌల్వీ సర్వర్ షా రజి సాహిబ్ తరచుగా ఇలా చెప్పేవారు: పైన పేర్కొన్న ముహమ్మద్ హుస్సేన్, గురుదాస్‌పూర్‌లోని ఏదో ఒక కోర్టులో గుమస్తాగా లేదా కోర్టు అధికారిగా పనిచేసేవాడు; అతను జమాత్ పట్ల తీవ్ర వ్యతిరేకత కలిగినవాడు మరియు మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీని కలిసేవారిలో ఒకడు. ఏది ఏమైనప్పటికీ, డాక్టర్ (మేము పిలవగానే కిందకు వచ్చిన ఆయన) ఇలా వివరించారు: తాను కిందకు వచ్చినప్పుడు, ఆ గుమస్తా ముహమ్మద్ హుస్సేన్ తన వద్దకు వచ్చి చెప్పిన విషయాలను వివరించారు: 'ఈ మధ్య ఇక్కడ ఒక ఆర్య సమాజ్ సభ జరిగింది. కొంతమంది ఆర్య సమాజ్ సభ్యులు తమ స్నేహితులను ఆ సభకు తీసుకువచ్చారు; అదే విధంగా, అతను కూడా తన ఆర్య స్నేహితుడితో కలిసి అక్కడికి వెళ్లాడు."' సమావేశపు కార్యక్రమాలు ముగిశాక, కొన్ని వ్యక్తిగత విషయాలు చర్చించవలసి ఉన్నందున సమావేశం ముగిసిందని, ప్రజలందరూ వెళ్లిపోవాలని నిర్వాహకులు ప్రకటించారు. దానికి అనుగుణంగా, సభ్యులు కాని వారందరూ వెళ్ళడానికి లేచి నిలబడ్డారు. నేను కూడా వెళ్ళబోతుండగా, నా ఆర్య మిత్రుడు, "మనం కలిసి వెళ్దాం, నువ్వు ఒక పక్కన కూర్చో లేదా బయట వేచి ఉండు" అని అన్నాడు. దానికి అనుగుణంగా, నేను అక్కడ ఒక పక్కన కూర్చున్నాను (ఈ మాటలు అహ్మదీయేతరుడైన ముహమ్మద్ హుస్సేన్ సాహిబ్ చెబుతున్నారు). అప్పుడు ఆర్య సమాజీయులలో ఒక వ్యక్తి లేచి నిలబడి, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అస) వారి నామాన్ని ఉచ్చరిస్తూ, మేజిస్ట్రేట్‌తో ఇలా అన్నాడు: "ఈ వ్యక్తి మాకు పరమ శత్రువు, మా నాయకుడైన లేఖ్‌రామ్ హంతకుడు. ఇప్పుడు ఇతడు మీ చేతుల్లో చిక్కిన ఒక వేట జంతువు వంటివాడు; యావత్ జాతి దృష్టి మీపైనే నిలిచి ఉంది. ఒకవేళ ఈ వేటను మీ చేతుల నుండి జారిపోనిస్తే, అప్పుడు మీరు జాతికి శత్రువు అవుతారు." ఆ వ్యక్తి ఈ రీతిలో రెచ్చగొట్టే మాటలను పలికాడు. దీనికి, న్యాయాధికారి ఇలా బదులిచ్చారు: "వీలైతే, మిర్జాను మాత్రమే కాకుండా ఈ కేసులోని అతని సహచరులు మరియు సాక్షులు అందరినీ నరకానికి పంపాలన్నది నా మొదటి నుంచే ఉన్న ఉద్దేశం. కానీ ఏం చేయగలం, ఈ కేసును ఎంత చాకచక్యంగా నడుపుతున్నారంటే, దానిపై చేయి వేయడానికి చోటు దొరకడం లేదు. అయితే, ఇప్పుడు నేను ఒక ప్రతిజ్ఞ చేస్తున్నాను, ఏది ఏమైనప్పటికీ, ఈ మొదటి విచారణలోనే నేను న్యాయపరమైన చర్య తీసుకుంటాను." "మౌల్వీ సాహిబ్ ఇలా చెప్పేవారు, డాక్టర్ గారు ఇలా వివరించారు: ముహమ్మద్ హుస్సేన్ నాతో ఇలా అన్నారు, 'న్యాయపరమైన చర్య అంటే ఏమిటో మీరు బహుశా అర్థం చేసుకోలేదేమో. దీని అర్థం ఏమిటంటే, ప్రతి న్యాయాధికారికి ఒక కేసు ప్రారంభంలో గానీ లేదా దాని మధ్యలో గానీ, తనకు ఎప్పుడు కావాలంటే అప్పుడు, నిందితుడిని బెయిల్ అంగీకరించకుండా అరెస్టు చేసి కస్టడీలో ఉంచే అధికారం ఉంటుంది.' ముహమ్మద్ హుస్సేన్ ఇంకా ఇలా అన్నారు, 'డాక్టర్, నేను మీ వర్గానికి తీవ్ర వ్యతిరేకినని మీకు తెలుసు. (అతను మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ అనుచరుడు మరియు వ్యతిరేకి కూడా, వారి పేర్లు కూడా ఒకటే.) కానీ నాలో ఈ గుణం ఉంది, ఏ గౌరవనీయమైన కుటుంబం కూడా అవమానానికి గురై నాశనమవ్వడాన్ని నేను చూడలేను,"' ముఖ్యంగా హిందువుల చేతిలో, మరియు మిర్జా సాహిబ్ కుటుంబం ఈ జిల్లాలో అత్యంత గౌరవనీయమైన కుటుంబం అని నాకు తెలుసు. అందువల్ల, మీరు కొన్ని ఏర్పాట్లు చేయగలరని ఈ సమాచారాన్ని మీకు తెలియజేశాను.' ఆ తర్వాత ఆయన తన అభిప్రాయాన్ని కూడా వ్యక్తం చేశారు: 'నా అభిప్రాయంలో, రెండు సూచనలు ఉన్నాయి. ఒకటి, ఈ కేసును ఇక్కడి నుండి ప్రధాన న్యాయస్థానానికి బదిలీ చేయడానికి ప్రయత్నాలు చేయాలి. (ఆ రోజుల్లో, హైకోర్టును ప్రధాన న్యాయస్థానం అని పిలిచేవారు.) మరియు రెండవది, సాధ్యమైనంత వరకు, తదుపరి విచారణకు మిర్జా సాహిబ్ కోర్టుకు హాజరు కాకూడదు, మరియు ఒక వైద్య ధృవీకరణ పత్రాన్ని సమర్పించాలి. మౌల్వీ సాహిబ్ ఇలా పేర్కొన్నారు, డాక్టర్ గారు ఈ సంఘటనను వివరించినప్పుడు, మేమందరం చాలా భయపడ్డాము మరియు ఈ విషయాలను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు తెలియజేయడానికి వెంటనే ఒక వ్యక్తిని ఖాదియాన్‌కు పంపాలని నిర్ణయించుకున్నాము. అప్పటికే రాత్రి అయిపోయింది. మేము ఒక బండి కోసం వెతికాము, రవాణా సాధనం కోసం, ఒక తెరచాప బండి లేదా గుర్రం కోసం చూశాము. అనేక బళ్ళు అక్కడ ఉన్నప్పటికీ, వ్యతిరేకత తీవ్రత ఎంతగా ఉందంటే ఒక్క బండి గానీ, రవాణా సాధనం గానీ కనబడలేదు. ఎవరూ అంగీకరించలేదు; అందరూ నిరాకరించారు. మేము సాధారణ ఛార్జీకి నాలుగు రెట్లు ఎక్కువ ఇస్తామని చెప్పాము, కానీ ఏ బండి నడిపేవాడూ ఒప్పుకోలేదు. చివరగా, మేము షేక్ హమీద్ అలీని, వంటవాడు అబ్దుర్ రహీంను, మరియు మూడవ వ్యక్తిని కాలినడకన ఖాదియాన్ వైపు పంపాము. వారు ఫజర్ నమాజు సమయానికి ఖాదియాన్ చేరుకున్నారు, అక్కడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి ఆ విషయాన్ని క్లుప్తంగా నివేదించారు. హుజూర్ (ఆయన) ఎంతో నిబ్బరంతో ఇలా అన్నారు: "సరే, మనం బటాలా వెళ్దాం. లాహోర్ నుండి తిరిగి వస్తున్నప్పుడు ఖ్వాజా సాహిబ్ మరియు మౌల్వీ ముహమ్మద్ అలీ సాహిబ్ అక్కడ మనల్ని కలుస్తారు." హుజూర్ (అ) ఇలా చెప్పారు: "ఖ్వాజా సాహిబ్ మరియు మౌల్వీ ముహమ్మద్ అలీ సాహిబ్ లాహోర్ నుండి వస్తున్నారు, మనం అక్కడ వారిని కలుద్దాం. మీరు వివరించిన ఈ మొత్తం విషయాన్ని వారితో చర్చిద్దాం; తద్వారా కేసు బదిలీ ప్రయత్నానికి సంబంధించి అసలు ఏం జరిగిందో మనకు తెలుస్తుంది." మేజిస్ట్రేట్ పక్షపాత ధోరణిని పసిగట్టి, మా న్యాయవాదులు అప్పటికే కేసును వేరొక కోర్టుకు బదిలీ చేయాలని కోరుతూ చీఫ్ కోర్టులో ఒక దరఖాస్తును సమర్పించి ఉన్నారు.

"'అందువల్ల, హుజూర్ (అ) అదే రోజు బటాలాకు బయలు దేరారు. దారిలో, ఖ్వాజా కమాలుద్దీన్ మరియు మౌల్వీ ముహమ్మద్ అలీ సాహిబ్ హుజూర్ (అ)ను కలిశారు. కేసును బదిలీ చేసే ప్రయత్నం విఫలమైందని అంటే, కేసును చీఫ్ కోర్టుకు బదిలీ చేయాలన్న అభ్యర్థన ఫలించలేదని వారు హుజూర్ (అ)కు తెలియజేశారు. "'ఆ తర్వాత, హుజూర్ (అ) గారు గురుదాస్‌పూర్‌కు వెళ్లారు; అక్కడ ఈ సంఘటన గురించి ఆ ఇద్దరిలో ఎవరికీ ఏమీ చెప్పలేదు. మౌల్వీ గారు వారికి ఆ వార్తను తెలియ జేయలేదు. హుజూర్ (అ) గారు గురుదాస్‌పూర్‌లోని తన నివాసానికి చేరుకున్నప్పుడు హుజూర్ (అ) అలవాటు ప్రకారంగా వేరొక గదిలోకి వెళ్లి, ఒక

మంచంపై కాసేపు విశ్రాంతి తీసుకున్నారు. "ఆ సమయంలో,' మౌల్వీ సాహిబ్ వివరిస్తూ, 'ఇక ముందు ఏం జరుగుతుందో అన్న ఆందోళనతో మా ఒళ్లు గగుర్పొడిచింది. మేజిస్ట్రేట్ ఎంతో తీవ్రమైన ప్రమాణం చేసి ఉన్నారు కదా! కొంతసేపటి తర్వాత,' మౌల్వీ సాహిబ్ ఇలా వివరించారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు నన్ను పిలిపించారు. నేను లోపలికి వెళ్లినప్పుడు, హుజూర్ (అ) గారు రెండు చేతులను తన తల వెనుక భాగంలో ఉంచుకుని, నిటారుగా పడుకుని ఉండటం చూశాను. నేను లోపలికి అడుగుపెట్టగానే, హుజూర్ (అ) పక్కకు తిరిగారు. దాంతో వారు తన మోచేతిపై ఆనుకుంటూ, తలను తన అరచేతిపై ఉంచుకున్నారు. నాతో ఇలా అన్నారు. ప్రక్రియా ఎంత వరకు వచ్చింది? అని తెలుసుకోవడానికి నేను నిన్ను ఇక్కడికి పిలిపించాను. ఆ సమయంలో, తలుపు దగ్గర నిలబడి ఉన్న మియాన్ షాదీ ఖాన్ తప్ప గదిలో ఇంకెవరూ లేరు. నేను జరిగిన సంఘటన మొత్తాన్ని వివరించాను: మేము అక్కడికి చేరుకోగానే డాక్టర్ ఇస్మాయిల్ ఖాన్ సాహిబ్ ఏడుస్తూ కనిపించారని, మున్షీ ముహమ్మద్ హుస్సేన్ సాహిబ్ రాక గురించి డాక్టర్ సాహిబ్ మాకు చెప్పారని, ఆ తర్వాత ముహమ్మద్ హుస్సేన్ వివరించిన విషయాలను కూడా జోడించారని చెప్పాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు నిశ్శబ్దంగా వింటూనే ఉన్నారు. నేను "ఎర" అనే పదం దగ్గరకు రాగానే, అంటే ఎర నా చేతుల్లో ఉందని ఆయన చెప్పగానే, హుజూర్ (అ) ఒక్కసారిగా లేచి నిటారుగా కూర్చున్నారు. వారి కన్నులు మెరవడం మొదలయ్యాయి, వారి ముఖం ఎర్రగా కందిపోయింది, మరియు వారు ఇలా అన్నారు:

"నేను అతని ఎరనా? నేను ఎవరి ఎరను కాదు; నేను ఒక సింహాన్ని, అదీ దేవుని సింహాన్ని! దేవుని సింహంపై అతను తన చేతులు వేయగలడా? అలా ప్రయత్నించి చూడగలడా?."

'ఈ మాటలు చెబుతున్నప్పుడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి స్వరం ఎంత బిగ్గరగా మారిందంటే, గది బయట ఉన్న ప్రజలు సైతం ఆశ్చర్యానికి గురై, ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. కానీ గదిలోకి ఎవరూ రాలేదు. హుజూర్ (అ) గారు "దేవుని సింహం" అనే మాటలను చాలాసార్లు పునరావృతం చేశారు, మరియు సాధారణంగా వినయంతో కిందకు దించి, సగం మూసుకొని ఉండే వారి కన్నులు, క్రూరత్వంతో మెరుస్తున్న సింహం కన్నులలాగా కనిపించడం ప్రారంభించాయి, మరియు వారి ముఖం ఎంత ఎర్రగా మారిందంటే ఆ క్షణంలో వారి వైపు చూడటం కూడా కష్టంగా అనిపించింది. మాట్లాడిన తరువాత హుజూర్ (అ) ఇలా అన్నారు.

ఇప్పుడు "నేనేం చేయాలి?. నేను నీ ధర్మం కోసం, నా రెండు చేతులకు మరియు కాళ్ళకు సంకెళ్ళు వేసుకోవడానికి సిద్ధంగా ఉన్నానని అల్లాహ్ ముందు విన్నవించుకున్నాను." అనగా నాకు సంకెళ్లు వేసినా, గొలుసులతో బంధించినా నాకేమీ తేడా ఉండదు. గొలుసులతో బంధించబడడానికి సిద్ధముగా ఉన్నాను. ఏమి కాదు. దాని వలన నాకేమి నష్టం లేదు. "కానీ సర్వశక్తిమంతుడైన దేవుడు ఇలా సెలవిస్తున్నాడు, 'కాదు నేను నిన్ను అవమానం నుండి కాపాడి, గౌరవప్రదంగా నిర్దోషిగా ప్రకటిస్తాను."

"ఆ తర్వాత, హుజూర్ (అ) దైవప్రేమను గురించి ప్రసంగించడం ప్రారంభించి, ఆ విషయంపై సుమారు అరగంట పాటు మాట్లాడారు."

(సీరతుల్ మహదీ, సంపుటం 1, వృత్తాంతం 107)

దైవప్రేమ మార్గంలో త్యాగాలు చేయడం పట్ల వారికి ఎంత గాఢమైన, విశేషమైన అవగాహన ఉండేదో కదా! సర్వశక్తిమంతుడైన దేవునిపై వారికి ఎంత లోతైన నమ్మకం ఉండేదో! ఈ నమ్మకం, దేవుని పట్ల వారికి ఉన్న ప్రేమ ఫలితమే. అంతేకాక, "నేను సర్వశక్తిమంతుడైన దేవుని ప్రేమిస్తున్నాను కాబట్టి, ఆయన కోసం ఎటువంటి త్యాగమైనా చేయడానికి సిద్ధంగా ఉన్నాను కాబట్టి, ఆయన నన్ను నిష్ప్రయోజనంగా పోనివ్వడు" అనే దృఢ విశ్వాసం వారికి ఉండేది.

ఇలాంటిదే మరొక సంఘటన కూడా ఉంది.

ఒక సందర్భంలో, లేఖ్‌రామ్ హత్యకు సంబంధించి అనుమానంతో, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కెప్టెన్ లిమార్చంట్ పోలీసు అధికారులతో కలిసి హఠాత్తుగా ఖాదియాన్‌కు వచ్చారు; ఈ విషయం హజ్రత్ మీర్ నాసిర్ నవాబ్ సాహిబ్‌కు తెలిసింది. వారు తీవ్ర ఆందోళనతో 'హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వద్దకు వెళ్లి, చాలా నెమ్మదిగా, వినిపించీ వినిపించనట్లుగా---ఆ సూపరింటెండెంట్ అరెస్టు వారెంట్ మరియు చేతిలో సంకెళ్లతో వస్తున్నారని విన్నవించుకున్నారు. ఆ సమయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు తన పుస్తకం నూరుల్ ఖుర్‌ఆన్ అనే పుస్తకాన్ని వ్రాస్తూ ఉన్నారు. వారు వ్రాయడం ఆపి తల పైకెత్తి, ముఖంపై చిరునవ్వుతో ఎంతో ప్రశాంతంగా ఇలా అన్నారు:

"మీర్ సాహిబ్, ప్రజలు ఆనంద సమయాల్లో బంగారం, వెండి కడియాలను ధరిస్తారు కదా! అలాగే మనం కూడా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రేమలో లోహపు సంకెళ్ళనే కడియంగా ధరించామని భావిద్దాం." ఆ తర్వాత కొంతసేపటికి, వారు ఇలా కొనసాగించారు: "కానీ అలా జరగదు; ఎందుకంటే దైవ పరిపాలనకు దానికంటూ కొన్ని నియమాలు ఉన్నాయి, ఆయన తన ప్రతినిధులను, తాను నియమించుకున్న వారిని ఈ విధంగా అవమానపడనీయడు." అనుకున్నట్లే జరిగింది. వారు విఫలమయ్యారు.

(అల్ హకం, సంపుటం 39, 7 జూన్ 1936, పేజీ 3; అల్ హకం, సంపుటం 3, 10 జూలై 1899, పేజీలు 1-2)

అదే విధంగా, మౌల్వీ అబ్దుల్ కరీం సాహిబ్ సియాల్‌కోటి రజి మరొక వృత్తాంతాన్ని నమోదు చేశారు. ఒక సందర్భంలో, జలంధర్‌లో ఉన్నప్పుడు వారు (అ) ఇలా పేర్కొన్నారని ఆయన వివరించారు:

"పరీక్షా సమయాల్లో, మన జమాత్ (సంఘం) లోని కొంతమంది పిరికి స్వభావం గల వ్యక్తుల గురించే మాకు ఆందోళన కలుగుతుంది." జమాత్‌కు చెందిన ఈ పిరికి వ్యక్తుల గురించే నా మనసులో ఎక్కువగా ఆలోచనలు మెదులుతుంటాయి. వ్యక్తికి పరీక్షలు ఎదురవుతాయి, కేసులు దాఖలవుతాయి, వ్యతిరేకత కూడా తలెత్తుతుంది. హుజూర్ (అ)కు మరియు అలాగే వారి జమాత్ సభ్యులకు కూడా ఇటువంటి అనుభవాలే ఎదురయ్యాయి. కాబట్టి, ఇటువంటి సమయాల్లో, జమాత్‌లోని కొంతమంది 'దుర్బల హృదయుల' పట్ల అంటే, విశ్వాసంలో బలహీనంగా ఉన్నవారి పట్ల తనకు ఆందోళన ఉందని వారు పేర్కొన్నారు.

మరల వారు ఇలా అన్నారు: "నా పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే, ఒకవేళ 'నిన్ను విడిచిపెట్టారు, నీ కోరికలలో ఒక్కటి కూడా నెరవేరదు అని ఒక స్పష్టమైన స్వరం నాకు వినిపించినా కూడా, దైవ స్వరూపం మీద ప్రమాణం చేసి చెబుతున్నాను, దేవుని పట్ల నాకున్న భక్తి, ప్రేమలో గానీ, విశ్వాసానికి నేను చేసే సేవలో గానీ ఏమాత్రం తగ్గుదల ఉండదు. " అప్పుడు కూడ నేను అల్లాహ్‌ను వదిలి వేయను, నా ప్రేమలో ఎలాంటి లోటు కనిపించదు. "ఎందుకంటే నేను అప్పటికే దేవుణ్ణి చూశాను."

**(సీరత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, మౌల్వీ అబ్దుల్‌కరీం సియాల్‌కోటి రజి, పేజి 53)**

అర్థం: నా నమ్మకం, నా నిశ్చయత సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌పైనే ఉన్నాయి, ఏది జరిగినా నా ప్రేమలో ఏమాత్రం తగ్గుదల ఉండదు.

అదేవిధంగా, నవాబ్ ముబారకా బేగం సాహిబా ఒక కథనాన్ని వివరించారు.

వారు ఇలా పేర్కొన్నారు: "హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అత్యంత ప్రియమైన వాడు సర్వశక్తిమంతుడైన అల్లాహ్. అది వారి శరీరం మరియు ఆత్మలోని ప్రతి అణువులోనూ ప్రవహించి, వారి ప్రతి మాటలో, చేతలో అన్ని వేళలా వ్యక్తమయ్యేది. ప్రార్థన కోసం నిర్దేశించిన సమయాలు కానప్పుడు కూడా, వారు తన దయామయుడైన ప్రభువును తీవ్రమైన వేదనతో, ఆరాటంతో పిలవడం నేను విన్నాను."

కేవలం అధికారిక ప్రార్థనల సమయాల్లోనే కాదు, సాధారణ పరిస్థితులలో కూడా, వారు అదే వేదనతో, తీవ్రతతో ఆయనను వేడుకోవడం నేను విన్నాను. మరియు వారు (అ) ఇలా అనేవారు: "నా ప్రియమైన అల్లాహ్, నా ప్రియమైన అల్లాహ్, నా ప్రియమైన అల్లాహ్.' వారు ఈ విధంగా పిలుస్తూనే ఉండే వారు, ఆ స్వరం నాకు ఇప్పటికీ వినిపిస్తున్నట్లుగా; అది ఇప్పటికీ నా చెవుల్లో ప్రతిధ్వనిస్తుంది, మరియు వారు కన్నీళ్లు కార్చడం నేను చూస్తున్నాను. ఈ దృశ్యం నా కళ్ల ముందు ఉంది." ఆ తర్వాత ఆమె ఆ క్షణాన్ని కళ్ళకు కట్టినట్లుగా ఇలా వివరించారు. " తన ప్రియమైనవాడైన, శాశ్వతుడైన మరియు నిత్యుడైన దేవుని పట్ల వారికున్న గౌరవ భావానికి, రక్షణ భావానికి ఒక ప్రత్యక్ష సాక్ష్యాన్ని అందిస్తున్నారు. వారి ప్రార్థనల పరిస్థితి ఇలా ఉండేదని, దాన్ని తాను స్వయంగా చూశానని వారు చెబుతూ, ఒక సంఘటనను కూడా వివరించారు.

వారు రజి ఇలా వ్రాసారు: " హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు తన గదిలో, బయటకు ఎక్కడికో వెళ్ళడానికి సిద్ధమవుతున్నారు. నేను వారితోనే ఉన్నాను. మా మేనత్త గారి పరిచారిక, ఆ తర్వాత ఆమె కూడా అహ్మదీగా మారి బహిష్తీ మఖ్బరాలో సమాధి చేయబడ్డారు, హజ్రత్ అమ్మా జాన్ వద్దకు వచ్చి, తన కుటుంబ బాధ్యతగా భావించి, మా పిన్నాన్న మిర్జా ఇమామ్-ఉద్-దీన్ గారి మరణం పట్ల అమ్మాజాన్ రజి కు సంతాపం తెలపడం ప్రారంభించారు. ఆమె పంజాబీలో మాట్లాడుతుండగా, 'ఆయన నిజంగా చాలా మంచి వ్యక్తి' అనే మాటలు పలుకుతుండగానే, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు బయటికి వచ్చారు. హుజూర్ (అ) గారి ముఖం ఎర్రబడుతోంది. తన చేతికర్రను నేలమీద కొడుతూ, వారు ఇలా అన్నారు, 'దుర్మార్గురాలా! నా ఇంట్లో నా దేవుని శత్రువును పొగుడుతున్నావా?' మిర్జా ఇమామ్-ఉద్-దీన్ సాహిబ్ ఇస్లాం నుండి వైదొలగి,

సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను అపహాస్యం చేసేవాడు. కావున తన సొంత ఇంట్లో కూర్చుని అతడి ప్రస్తావన చేయడం వారు తమ ఆత్మగౌరవానికి చేటుగా భావించారు." నవాబ్ ముబారకా బేగం సాహిబా ఇలా వ్రాశారు: "వారి (అ) స్వరంలో అంతటి గంభీరత, భయభక్తులు ఉండటంతో ఆ స్త్రీ వెంటనే అక్కడి నుండి పారిపోయింది."

మిర్జా ఇమామ్-ఉద్-దీన్ ఒక నాస్తికుడు, అటువంటి సందర్భంలో ఒక నాస్తికుడిపై అంతటి ప్రశంసలు కురిపించడాన్ని హుజూర్ (అ) ఎలా సహించగలరు?"

(తహ్‌రీరాతే -ముబారకా, పుటలు 223-224)

హుజూర్ (అ) తన గురువు, దైవ ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) యొక్క ఆచరణకు అనుగుణంగా, తన బాల్యం మరియు యవ్వనాన్ని సర్వశక్తిమంతుడైన దేవుని ప్రేమలో గడిపారు.

ఒక కథనంలో, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి ఇలా వ్రాశారు: "ఒక సిక్కు భూస్వామి ఒక వృత్తాంతాన్ని తెలిపాడు. అతను మా తాతగారి తరపున ఒకసారి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)కు ఉద్యోగ సందేశాన్ని అందించానని పేర్కొన్నాడు." ఆయన చెప్పిన దాని ప్రకారం, ఒక ఉన్నతాధికారి లేదా జమీందారు మా తాతగారిని ఇలా అడిగారు, 'మీకు ఒక చిన్న కుమారుడు ఉన్నాడని విన్నాను, కానీ మేము అతన్ని ఎప్పుడూ చూడలేదు.' దానికి, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి తండ్రి చిరునవ్వుతో ఇలా జవాబిచ్చారు, 'అవును, నాకు ఒక చిన్న కుమారుడు ఉన్నాడు, కానీ కొత్తగా పెళ్ళైన పెళ్లికూతురులా అతను అరుదుగా కనిపిస్తాడు. మీరు అతన్ని చూడాలనుకుంటే, మసీదులోని ఏదైనా మూలకు వెళ్లి అతని కోసం వెతకండి. అతను మసీదు పట్ల ఎంతో భక్తి కలిగి ఉంటాడు."

(సీరతే-తయ్యిబా, పుటలు 9-10)

ఈ కథనాన్ని మీరాజ్ దీన్ సాహిబ్ ఉమర్ మరింత వివరంగా విశదీకరించారు, ఆయన ఇలా వ్రాశారు: "మసీదుకు వెళ్లి, నీళ్ళు మోసేవారి కుళాయిల వద్ద అతని కోసం వెతకండి. (వజూ చేసుకునే స్థలం, అంటే నీటి తొట్టి మరియు కుళాయిలు ఉన్న చోటికి వెళ్లి చూడండి.) అతను అక్కడ కనిపించకపోతే, నిరాశతో వెనుదిరగవద్దు. మసీదు లోపలికి వెళ్లి అక్కడ ఏదైనా మూలలో వెతకండి." అక్కడ కూడా ఆయన మీకు కనిపించకపోయినా, నిరాశతో వెనుదిరగవద్దు. ప్రార్థన చాపలలో వెతకండి; బహుశా ఎవరైనా వారిని చుట్టి అక్కడ నిలబెట్టి ఉండవచ్చు, ఎందుకంటే వారు ఈ జీవితంలో కూడా ప్రపంచానికి మరణించినవాడే. వారు దైవంలో పూర్తిగా లీనమైపోయిన స్థితి ఎంత తీవ్రమైనదంటే, ఎవరైనా వారిని చుట్టి ప్రార్థన చాపలో నిలబెట్టినా, వారు కనీసం కదలరు, గమనించరు కూడా."

(హజ్రత్ మసీహ్ మౌవూద్ కే ముఖ్తసర్ హలత్, పే. 67)

మిర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి మరొక వృత్తాంతాన్ని వివరిస్తూ ఇలా వ్రాశారు: "ఒక సందర్భంలో హుజూర్ (అ) లుధియానాలో ఉన్నారని హాజీ అబ్దుల్ మజీద్ సాహిబ్ లుధియాన్వి నాకు వివరించారు. మా ఇంట్లో ఒక వేప చెట్టు ఉండేది, అది వర్షాకాలం కావడం వల్ల దాని ఆకులు అత్యంత ఆహ్లాదకరమైన ఆకుపచ్చ రంగులో ఉండేవి. హుజూర్ (అ) నాతో, 'హాజీ సాహిబ్, ఈ చెట్టు ఆకులను చూడండి, అవి ఎంత అందంగా ఉన్నాయో' అన్నారు. ఆ క్షణంలో వారి కళ్ళు కన్నీళ్లతో నిండిపోవడాన్ని నేను గమనించానని హాజీ సాహిబ్ చెబుతారు."

(సీరతుల్ మహదీ, సంపుటి 1, కథనం 95)

వారికి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క శక్తి, ప్రేమ గుర్తుకు వచ్చాయి. దాని ఫలితంగా ఆ క్షణంలో వారి కళ్ళలో కన్నీళ్లు ఉబికివచ్చాయి.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా వివరిస్తున్నారు:

"ఇక్కడ ఒక వ్యక్తి ఉండేవాడు, అతను తరువాత చాలా నిజాయితీ గల అహ్మదీగా మారాడు మరియు హుజూర్ (అ)తో సన్నిహిత సంబంధాన్ని ఏర్పరచుకున్నాడు. అయితే, ఈ వ్యక్తి అహ్మదీయత్‌ను స్వీకరించక ముందు, హుజూర్ (అ) అతనిపై 20 సంవత్సరాల పాటు అసంతృప్తిగా ఉన్నారు. దానికి కారణం, అతని మాటలలో ఒక దానితో హుజూర్ (అ) తీవ్రంగా మనస్తాపం చెందడమే. ఆ సమయంలో అతని కుమారులలో ఒకరు మరణించారు. హుజూర్ (అ) అతని సోదరునితో కలిసి, సంతాపం తెలియజేయడానికి మరియు వారిని ఓదార్చడానికి వారి ఇంటికి వెళ్లారు. తమకు చాలా స్నేహపూర్వక సంబంధాలు ఉన్న ఎవరైనా వచ్చినప్పుడు, వారిని కౌగిలించుకుని, ఏడ్చి, కేకలు వేయడం వారి ఆచారం. ఈ ఆచారం ప్రకారం, వారు హుజూర్ (అ) గారి అన్నయ్యను కౌగిలించుకున్నారు మరియు ఆయనను అంటిపెట్టుకుని ఏడుస్తూ ఇలా అన్నాడు: 'అల్లాహ్ నాకు చాలా అన్యాయం చేశాడు.' ఇది విన్న వెంటనే, హజ్రత్ సాహిబ్‌కు ఎంతటి విరక్తి కలిగిందంటే, వారు కనీసం ఆ వ్యక్తి ముఖాన్ని చూడటానికి కూడా ఇష్టపడలేదు." తరువాత, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆ వ్యక్తికి సంస్కరించుకునే సామర్థ్యాన్ని ప్రసాదించాడు, మరియు అతను ఆ అజ్ఞానపు ఆచారాల నుండి రక్షించబడ్డాడు."

(తఖ్దీర్-ఎ-ఇలాహీ, అన్వర్-ఉల్-ఉలూమ్, సంపుటి 4, పేజీలు 606-607)

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ మరొక కథనాన్ని కూడా వివరిస్తారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు మైగ్రేన్ తలనొప్పి మరియు తల తిరగడంతో బాధపడ్డారని కాపుర్తలాకు చెందిన మున్షీ జఫర్ అహ్మద్ సాహిబ్ నాకు రాతపూర్వకంగా తెలియజేశారు. ఈ విషయంలో నైపుణ్యం బాగా తెలిసిన ఒక ప్రఖ్యాత వైద్యుడు ఉండేవారు, మరియు ఆయన ఈ వ్యాధికి చికిత్స చేసేవారు. ఆయనను ఒక సుదూర ప్రాంతం నుండి పిలిపించారు, ఆయన ప్రయాణ ఖర్చులను పంపించారు. ఆయన హుజూర్‌ను పరీక్షించి, "రెండు రోజుల్లో నేను మీకు ఉపశమనం కలిగిస్తాను; మిమ్మల్ని స్వస్థపరుస్తాను" అని అన్నాడు. ఇది విన్న హుజూర్ (అ) గారు లోపలికి వెళ్లి హజ్రత్ మౌల్వీ నూర్-ఉద్-దీన్ సాహిబ్‌కు ఒక లేఖ రాశారు, అందులో ఇలా పేర్కొన్నారు: "నేను ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ వ్యక్తి నుండి చికిత్స కోరడం లేదు. ఆయన ఏమైనా దైవత్వాన్ని ప్రకటించుకుంటున్నారా?" ఆయన తిరుగు ప్రయాణ ఖర్చులతో పాటు అదనంగా 25 రూపాయలు ఇవ్వాలని ఆదేశించారు, మరియు వాటిని ఆయనకు అప్పగించి, ఆయనను పంపించి వేయమని లోపలి నుండి కబురు పంపారు. దాని ప్రకారమే జరిగింది. హుజూర్ (అ) ఇలా అన్నారు: "'నేను నిన్ను స్వస్థపరుస్తాను' అని ఆయన అన్నాడు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తప్ప, స్వస్థపరచగలవారు ఇంకెవరు ఉన్నారు?. నిజమైన స్వస్థపరిచేవాడు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తప్ప మరెవరూ కాదు."

(సిరతుల్ మహదీ, సంపుటి 2, కథనం 1038)

అదేవిధంగా, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి, కపుర్తలాకు చెందిన మున్షీ జాఫర్ అహ్మద్ సాహిబ్ నుండి మరొక కథనాన్ని వివరిస్తారు:

దివంగత చౌదరి రుస్తమ్ అలీ ఖాన్ సాహిబ్ రైల్వేలో ఇన్‌స్పెక్టర్‌గా ఉండేవారు. ఆయనకు నెలసరి జీతం 150 రూపాయలు. ఆయన అత్యంత నిష్కపటమైన వ్యక్తి మరియు జమాత్‌లో మంచి పేరున్నవారు. ఆయన నెలకు కేవలం 20 రూపాయలు మాత్రమే తన కోసం ఉంచుకుని, మిగిలిన జీతమంతా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)కు పంపేవారు. ఇది ఆయన నిరంతర ఆచరణ. ఆయనకు ఒక్కడే కుమారుడు. ఆ బాలుడు అనారోగ్యానికి గురైనప్పుడు, ఆయన తన భార్యతో పాటు అతడిని ఖాదియాన్‌కు తీసుకువచ్చారు. వారు హుజూర్ (అ) గారి నివాసంలో బస చేశారు. ఒక రోజు రాత్రి, ఎవరో తన దేవుడిని దూషిస్తున్నట్లు తనకు ఒక దర్శనం కలిగిందని, అది తనకు తీవ్రమైన వేదనను కలిగించిందని హుజూర్ (అ) గారు తెలిపారు. హుజూర్ (అ) గారు ఈ దర్శనం గురించి చెప్పిన మరుసటి రోజే, చౌదరి సాహిబ్ గారి ఏకైక కుమారుడు కన్నుమూశారు. అతను వారి ఏకైక సంతానం కావడంతో, ఆ బిడ్డ తల్లి తీవ్రమైన దుఃఖంతో కుంగిపోయింది. ఆ స్థితిలో, ఆమె నోటి నుండి దేవుడిని ఉద్దేశించి, "ఓ అణచివేతదారుడా, నువ్వు నాకు చాలా అన్యాయం చేశావు" అనే మాటలు వెలువడ్డాయి. ఆమె అలాంటి మాటలే పలుకుతూ ఉండగా, హుజూర్ (అ)వాటిని విన్నారు. వెంటనే, వారు (అ) స్పష్టంగా దుఃఖంతో, తీవ్రంగా చలించిపోయి బయటకు వచ్చి, ఆ స్త్రీ వెంటనే తన ఇంటిని విడిచి వెళ్ళిపోవాలని చాలా గంభీరంగా ప్రకటించారు. గొప్ప జ్ఞానం, వివేకం గల స్త్రీ అయిన డాక్టర్ మీర్ ముహమ్మద్ ఇస్మాయిల్ సాహిబ్ గారి తల్లి, చౌదరి సాహిబ్ భార్యకు నచ్చజెప్పి, హుజూర్ (అ) గారు తీవ్రంగా అసంతృప్తిగా ఉన్నారని ఆమెకు వివరించారు. ఆమె పశ్చాత్తాపపడి, క్షమాపణ కోరి, ఇకపై తాను ఏడవనని చెప్పింది. అప్పుడు మీర్ సాహిబ్ గారి తల్లి, ఆ స్త్రీ పశ్చాత్తాపపడి ఏడవడం మానేసిందని హుజూర్ (అ) గారికి తెలియజేసి, ఆమె తరపున క్షమాపణ కోరారు. హుజూర్ (అ) ఇలా సమాధానమిచ్చారు, "సరే, ఆమె ఇక్కడే ఉండి, ఆ బిడ్డ ఖననానికి ఏర్పాట్లు చేసుకోనివ్వండి."

(సీరతుల్ మహదీ, సంపుటి 2, కథనం 1119)

షేక్ యాకూబ్ అలీ సాహిబ్ ఇర్ఫానీ రజి గారు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జీవిత విశేషాలను నమోదు చేస్తూ, హుజూర్ (అ) స్వయముగా ఇలా తెలిపారని పేర్కొన్నారు.

"నాకు డల్హౌసీకి వెళ్ళే అవకాశం కల్గినప్పుడు (ఈ విషయాన్ని హుజూర్ (అ) వారే స్వయంగా చెప్పారు, ఇర్ఫానీ సాహిబ్ హుజూర్ (అ)వారి మాటల్లోనే దీనిని రాశారు), అక్కడ పచ్చని కొండ మైదానాలను, ప్రవహించే సెలయేళ్లను వీక్షించినప్పుడు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పట్ల స్తుతిభావం నాలో అప్రయత్నంగా ఉప్పొంగేది. ఆరాధనలో నేను ఒక విశేషమైన ఆనందాన్ని అనుభవించేవాడిని. ఆ ప్రదేశం ఏకాంత సాధనకు ఒక అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తుందని కూడా నేను గమనించేవాడిని."

(హయాత్-ఎ-అహ్మద్, సంపుటి 1, భాగం 1, పుట 85)

అదే విధంగా, ఈ ఆధ్యాత్మిక ఆనందాన్ని మరియు సర్వశక్తిమంతుడైన దేవుని పట్ల ఉన్న ప్రేమను వివరిస్తూ, వారు (అ) మరొక సందర్భంలో ఇలా పేర్కొన్నారు:

"దేవుని ప్రేమలో ఒక గొప్ప ఆనందం, ఆయనతో ఐక్యమయ్యే మాధుర్యం ద్వారా పెంపొందించబడినది. వారి హృదయాలలో (అంటే, అల్లాహ్ ను ప్రేమించే వారి హృదయాలలో) నిక్షిప్తమై ఉంటుంది. ఒకవేళ వారి అస్తిత్వమే కష్టాల రోట్లో వేసి నలపబడినా, తీవ్రమైన పరీక్షలు మరియు బాధల కింద నలిగిపోయినా, వారి అంతస్సారం నుండి అల్లాహ్ పట్ల ప్రేమ తప్ప మరేదీ వెలువడదు."

**(సుర్మా-ఎ-చష్మా-ఆర్య, రూహానీ ఖజాయిన్, సంపుటి 2, పుట 79, పాదసూచి)**

అంటే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను ప్రేమించే వారి హృదయాలలో నాటబడిన ప్రేమ ఎంత గాఢమైనదంటే, ఒకవేళ వారిని రోట్లో వేసి దంచినా, యంత్రంలో వేసి నలపినా, లేదా అత్యంత కఠినమైన ఒత్తిళ్ల కింద అణచివేసినా సరే, వారి నుండి దైవప్రేమ తప్ప మరేదీ బయటకు రాదు.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ సాహిబ్ రజి, మలిక్ మౌలా బక్ష్ సాహిబ్ నుండి మరొక వృత్తాంతాన్ని వివరిస్తూ ఇలా పేర్కొన్నారు:

"సాహిబ్జాదా మిర్జా ముబారక్ అహ్మద్ సాహిబ్ అనారోగ్యంతో ఉన్నప్పుడు, ఆయన పరిస్థితి పట్ల హుజూర్ (అ) గారిలో ఆందోళన స్పష్టంగా కనిపించింది. సాహిబ్జాదా సాహిబ్ పరమపదించినప్పుడు, సర్దార్ ఫజల్ హక్ సాహిబ్, దివంగత వైద్యుడు ఇబాదుల్లా సాహిబ్, మరియు ఈ వృత్తాంతకర్త స్వయంగా సంతాపం తెలియ జేయడానికి ఖాదియాన్‌కు వచ్చారు. అయితే, హుజూర్ (అ) గారు మసీదుకు వచ్చినప్పుడు, వారు ఎప్పటిలాగే ఉల్లాసంగా కనిపించారు. నిజానికి, అంతకంటే ఎక్కువగా. "సాహిబ్జాదా సాహిబ్ గారి మరణ వార్త ప్రస్తావించినప్పుడు, హుజూర్ (అ) గారు ఇలా అన్నారు:

"'ముబారక్ అహ్మద్ పరమపదించారు. నా ప్రభువు మాట నెరవేరింది. ఈ బాలుడు అకాల మరణం చెందుతాడని గానీ లేదా దేవుని పట్ల ప్రగాఢ భక్తిని పొందుతాడని గానీ ఆయన నాకు ముందే తెలియజేశారు. అందువల్ల, అల్లాహ్ అతడిని తన వద్దకు తీసుకున్నాడు. ఒకరు. ముబారక్ అహ్మద్ లేదా వెయ్యి మంది కుమారులు పుట్టినా, మరణించినా, నా ప్రభువు ప్రసన్నుడై, ఆయన ఆజ్ఞ నెరవేరినంత వరకు నా సంతోషం ఇందులోనే ఉంది.'

"ఈ పరిస్థితులను చూసిన కథకులు, తాము దుఃఖాన్ని వ్యక్తం చేయడానికి వచ్చినప్పటికీ, వారిలో ఒక్కరు కూడా ఒక్క సంతాపపు మాట కూడా పలకడానికి ధైర్యం చేయలేకపోయారని పేర్కొన్నారు."

**(సీరతుల్ మహదీ, సంపుటి 2, కథనం 1191)**

హజ్రత్ నవాబ్ ముబారకా బేగం సాహిబా రజి ఇలా వ్రాశారు:

"సర్వోన్నతుడైన అల్లాహ్ యొక్క పవిత్ర స్వరూపం పట్ల వారికున్న నిజమైన మరియు నిష్కపటమైన ప్రేమ అన్ని వేళలా వ్యక్తమయ్యేది. ఒక సందర్భంలో, వారు తీవ్రమైన వేదనతో తన ప్రభువును, ప్రియనేస్తాన్ని పిలుస్తూ, 'నా ప్రియమైన అల్లాహ్, నా ప్రియమైన అల్లాహ్' అని పదేపదే జపిస్తూ, వేడుకుంటూ, ఏడుస్తూ ఉండటాన్ని నేను చూశాను. దీనిని నేను నా కళ్ళతో చూశాను. వారు దైవ ప్రవక్త (స)ను నిజంగా ప్రేమించిన వారు, మరియు తన సర్వోన్నత ప్రభువును భక్తితో ప్రేమించిన వారు." ఆ ప్రేమ కాంతి వారి ముఖంపై ప్రస్ఫుటంగా కనిపించింది, అదే కాంతి వారి నాలుక నుండి కూడా ప్రవహించింది. వారి మాటల నుండి ఆ ఆధ్యాత్మిక కాంతి సెలయేళ్లు ప్రవహించాయి, అయినప్పటికీ దృష్టి లోపం ఉన్నవారు వాటిని గ్రహించలేకపోయారు.

**(తహిరీరాతే ముబారకా, పుటలు 312-313)**

లూధియానాకు చెందిన సుప్రసిద్ధ సూఫీ సాధువు, హజ్రత్ మున్షీ అహ్మద్ జాన్ సాహిబ్ గారు హజ్ యాత్రకు బయలుదేరడానికి సన్నద్ధమవుతున్నప్పుడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అలైహిస్సలాం) వారి ప్రయాణానికి ముందే ఆయనకు ఒక లేఖ రాశారు; అందులో వారు ఈ విధంగా పేర్కొన్నారు:

అల్లాహ్ అనుగ్రహంతో మీరు దైవగృహాన్ని చూసినప్పుడు, ఈ అల్పుడు, నిస్సారుడైన ఈ భవధీయుని యొక్క వినయపూర్వకమైన అభ్యర్థనను దయచేసి జ్ఞాపకం చేసుకోండి. ఆ పుణ్యమైన, ప్రశంసనీయమైన ప్రదేశంలో, దైవం యొక్క ఈ దీన సేవకుని ప్రార్థనను అత్యంత వినయంతో సమర్పించండి. వినయంతో, సంపూర్ణ భక్తితో మీ చేతులను పైకెత్తి ప్రార్థించండి, మరియు ఇలా ప్రార్థించండి: 'ఓ కరుణామయులలోకెల్లా అత్యంత కరుణామయుడా, భారతదేశం అని పిలువబడే ప్రపంచ భాగంలో ఉన్న నీ సాత్విక, నిస్సార, మరియు వినయశీలి అయిన, దోషాలతో నిండిన సేవకుడను, గులాం అహ్మద్, నిన్ను ప్రార్థిస్తున్నాడు, ఓ కరుణామయుడా! నాపై ప్రసన్నుడవు కమ్ము; నా పాపాలను, అతిక్రమణలను క్షమించు, నిశ్చయంగా నీవే అత్యంత క్షమించేవాడవు మరియు కరుణామయుడవు. నీకు అత్యంత ప్రీతికరమైన కార్యాలు చేసే సామర్థ్యాన్ని నాకు ప్రసాదించు. తూర్పు పడమరల మధ్య ఎంత దూరం ఉందో, నాలోని దుష్ట స్వభావానికి, నాకు మధ్య కూడా అంతే దూరం ఉంచుము. నా జీవితం, నా మరణం మరియు నాకున్న ప్రతి సామర్థ్యం నీ కోసమే ఉండుగాక! నీ ప్రేమలో నన్ను బ్రతికించు, నీ ప్రేమలోనే నా మరణమును కలుగజేయుము మరియు నిన్ను అత్యధికంగా ప్రేమించి, విధేయత చూపేవారిలో నన్ను ఉన్నత స్థానానికి చేర్చు.' ఓ కరుణామయులలోకెల్లా అత్యంత కరుణామయుడా! నీవు నాకు అప్పగించిన నా ప్రచార కార్యాన్ని నెరవేర్చు. నీవు నా హృదయంలో నింపిన ఆసక్తి నెరవేరేలా చూడు. ఈ దీనుని ద్వారా ఇస్లాం శత్రువులందరికీ ఇస్లాం సత్యం స్పష్టమయ్యేలా చేయుము. ఈ ఇస్లాం ధర్మం యొక్క సౌందర్యాన్ని ఇంకా ఎరుగని వారికి ఇస్లాం సౌందర్యాన్ని చూపించు. ఈ దీనుని, నా స్నేహితులను మరియు నా సహచరులను నీ క్షమాపణ మరియు కరుణతో రక్షించు. లౌకిక మరియు ఆధ్యాత్మిక విషయాలలో వారికి తోడుగా ఉండి, వారికి సర్వస్వం కమ్ము. వారు నీ అనుగ్రహాన్ని పొందేలా శక్తిమంతులుగా చేయుము. "నీ ప్రవక్త (స)పై, వారి సహచరులపై మరియు వారి అనుచరులపై నీ ఆశీర్వాదాలను, దరూద్‌ను కురిపించుము."

(సీరత్ మసీహ్-ఎ-మౌవూద్, పుటలు 541-542)

నేను ఆ ప్రార్థనలోని కొన్ని భాగాలను చదివాను; బహుశా కొన్ని భాగాలు వదిలి వేయవచ్చును. ఏది ఏమైనప్పటికీ, హజ్రత్ మున్షీ సాహిబ్, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆదేశానికి అనుగుణంగా, 'హజ్-ఎ-అక్బర్' సందర్భంలో, అల్లాహ్ గృహం వద్ద మరియు అరఫాత్ మైదానంలో తన యాత్రికుల బృందంతో కలిసి ఈ ప్రార్థనను సమర్పించారు.

ఈ విన్నపంలోని ప్రతి పదం దైవప్రేమతో ఎలా నిండి ఉందో, ఏకైక దేవుని పట్ల గాఢమైన భక్తిని ఎలా వ్యక్తపరుస్తోందో, మరియు హుజూర్ (అ)కు అల్లాహ్ పట్ల ఉన్న ప్రేమ, వారు పలికిన ప్రతి మాటలోనూ ఎలా వెల్లివిరుస్తోందో మనం గమనించవచ్చు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా పేర్కొన్నారు:

"నేను ఇలా ప్రకటిస్తున్నాను: సర్వశక్తిమంతుడైన దేవుని ప్రేమించినందుకు మరియు ఆయనకు విధేయుడిగా ఉన్నందుకు నాకు అత్యంత ఘోరమైన, తీవ్రమైన శిక్షలు విధించబడతాయని నాకు కచ్చితంగా తెలిసినప్పటికీ, నేను ప్రమాణం చేసి చెబుతున్నాను, ఆ బాధలన్నింటినీ, పరీక్షలన్నింటినీ సంతోషంతో, ప్రేమతో కూడిన గాఢమైన తపనతో భరించడానికి నా స్వభావం సిద్ధంగా ఉంది. కేవలం శిక్షలు, దుఃఖాలు మాత్రమే ఉంటాయని నాకు సంపూర్ణ నిశ్చయంతో చెప్పినప్పటికీ, దేవుని పట్ల విధేయత మరియు సమర్పణ పరిధిని దాటి ఒక్క అడుగు వేయడాన్ని నా స్వభావం అనుభవించే బాధ, వేలకొద్దీ కాదు, అనంతమైన మరణాలు, బాధలు మరియు కష్టాలను అనుభవించడంలో కలిగే బాధ కంటే ఎంతో ఎక్కువగా భావిస్తాను."

**(మల్ఫూజాత్ , సంపుటి 4, పుట 252)**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా పేర్కొన్నారు:

"సమస్త వస్తువులపై అధికారం కలిగిన దేవుడు ఒకడు ఉన్నాడని ఇప్పటికీ తెలియని మనిషి ఎంత దురదృష్టవంతుడు!.

మన స్వర్గం మన దేవునిలోనే ఉంది. మన అత్యున్నత ఆనందం మన దేవునిలోనే ఉంది; ఎందుకంటే నేను ఆయనను దర్శించాము, ఆయనలో సమస్త సౌందర్యాన్ని కనుగొన్నాము. ఈ సంపదను పొందడానికి ఒకవేళ ప్రాణాలనే త్యాగం చేయాల్సి వచ్చినా సరే, దీనిని సంపాదించడం ఎంతో విలువైన విషయం. ఈ 'మాణిక్యం' కోసం ఒకవేళ తన ఉనికినే కోల్పోవాల్సి వచ్చినా సరే, దీనిని సొంతం చేసుకోవడం ఎంతో సార్థకమైన విషయం. ఓ వంచితులారా! ఈ జీవధార చెలిమ వైపు వేగంగా రండి, ఇది మీ దాహాన్ని తీరుస్తుంది. మిమ్మల్ని రక్షించేది ఈ జీవధారే. నేనేం చేయగలను? ఈ శుభవార్తతో ప్రజల హృదయాలను నేను ఎలా ప్రభావితం చేయగలను?" ప్రజలు వినేలా, 'ఇతడే మీ దేవుడు' అని ప్రకటించడానికి నేను వీధుల్లో ఎలాంటి డప్పు కొట్టాలి? ప్రజలు వినేలా వారి చెవులకు నేను ఎలాంటి నివారణను అందించాలి?.

"ఒకవేళ మీరు దేవునితో ఏకమైతే, దేవుడు కూడా మీవాడవుతాడని నిశ్చయంగా నమ్మండి. మీరు నిద్రపోతున్నప్పుడు సర్వశక్తిమంతుడైన దేవుడు మీ కోసం మేల్కొని ఉంటాడు. మీరు ఆయనను పట్టించుకోనప్పుడు, దేవుడు మీ శత్రువును కాపాడి వారి పన్నాగాలను భగ్నం చేస్తాడు. దేవుని శక్తుల పరిధి మీకు ఇంకా తెలియదు. మీకు తెలిసి ఉంటే, ప్రపంచం గురించి ఒక్క రోజు కూడా మీరు దుఃఖించి ఉండేవారు కాదు. నిధి ఉన్నవాడు ఒక్క నాణెం పోగొట్టుకున్నందుకు ఏడుస్తాడా, దుఃఖించి చనిపోతాడా? ఈ నిధి గురించి మీకు తెలిసి, అవసరమైన ప్రతి సమయంలో దేవుడు మీ అవసరాలను తీర్చగలడని మీకు తెలిసి ఉంటే, మీరు ప్రపంచం వైపు ఎందుకు ఇంత అశాంతంగా చూస్తారు? దేవుడు ఒక అమూల్యమైన నిధి. ఆయనను తదను గుణంగా అభినందించండి, ఎందుకంటే ఆయన ప్రతి

అడుగులో మీకు సహాయకుడు. ఆయన లేకుండా మీరు శూన్యం, మీ వనరులు మరియు మీ పథకాలు కూడా దేనికీ పనికిరావు.”

(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పేజి 21-22)

ఆ తర్వాత, దేవునిపై తనకున్న ప్రగాఢమైన ప్రేమను అత్యంత సుందరమైన రీతిలో వ్యక్తపరుస్తూ, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా అన్నారు:

ఓ నా దేవా!, నా అధిపతీ, నా ప్రియ ప్రభువా, నా ప్రియమైన అధిపతీ, నా నిజమైన ప్రేయనేస్తమా!. లోకం నన్ను అవిశ్వాసి అని పిలుస్తుంది. కానీ నీకంటే ప్రియమైన వారు ఎవరైనా నాకు దొరుకుతారా? ఒకవేళ ఎవరైనా ఉంటే, బహుశా నేను వారి కోసం నిన్ను విడిచిపెడతాను. అయినప్పటికీ, ప్రజలు లోకాన్ని పట్టించుకోనప్పుడు, నా స్నేహితులకు గానీ, నా శత్రువులకు గానీ నా పరిస్థితి గురించి ఏమాత్రం తెలియని సమయంలో, నన్ను మేల్కొలిపి, ‘దుఃఖించకు, నేను నీతో ఉన్నాను’ అని ప్రేమగా చెప్పేది నీవే అని నేను చూస్తున్నాను. అలాంటప్పుడు, ఓ నా అధిపతీ, నీవు చేసిన ఇన్ని అనుగ్రహాల తర్వాత నేను నిన్ను విడిచిపెట్టడం ఎలా సాధ్యం? ఎన్నటికీ, ఎన్నటికీ! కాదు”

(సీరత్ హజ్రత్ బానియే సిల్‌సిలా అహ్మదియ్య, మౌలానా షరీఫ్ అమీనీ సాహిబ్ ప్రసంగం, పుటలు 23-24)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా పేర్కొన్నారు:

“నాకు తెలిసినటు వంటి అనుగ్రహాలను నేను లెక్కించలేను. నేను నిన్ను మాత్రమే గుర్తిస్తాను. నీవే నా దేవుడివి.” హుజూర్ (అ) సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను ఉద్దేశించి ఇలా అన్నారు. “ఈ కారణంగానే, ఒక పసికందు తన తల్లిని చూడగానే ఎలా ఆనందంతో గంతులు వేస్తుందో, అలాగే నీ నామాన్ని వినగానే నా ఆత్మ కూడా ఆనందంతో గంతులు వేస్తుంది. అయినప్పటికీ, చాలా మంది ప్రజలు నన్ను గుర్తించలేదు, నన్ను అంగీకరించనూ లేదు.”

**(తర్యాఖుల్-ఖులూబ్, రుహాని ఖజాయిన్, సంపుటి 15, పుట 511)**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన గురువు అయిన దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) అడుగుజాడలను అనుసరించడం ద్వారా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పట్ల పెంపొందించుకున్న దైవిక ప్రేమ మరియు ప్రగాఢమైన భక్తి ఇది. ఇదే దైవ ప్రేమను వారు తన జమాత్‌లోనూ నింపారు. ప్రతి త్యాగానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండమని వారు చెప్పారు. మీరు అల్లాహ్ కొరకు త్యాగం చేసినప్పుడు, ఆయన పట్ల మీ ప్రేమను వ్యక్తపరుస్తూ మరియు ఆయనకు చెందవలసిన దానిని నెరవేర్చినప్పుడు, దానికి ప్రతిఫలంగా అల్లాహ్ కూడా మిమ్మల్ని ప్రేమిస్తాడు. ఆయన మిమ్మల్ని ప్రతి శత్రువు నుండి కాపాడుతాడు, ప్రతి బాధ నుండి మిమ్మల్ని రక్షిస్తాడు, మరియు కేవలం ఆయన ప్రీతి కోసం మీరు చేసే ప్రతి కర్మకు, ఆయన మీకు ఈ లోకంలోనూ మరియు పరలోకంలోనూ అపారమైన ఆశీర్వాదాలను ప్రసాదిస్తాడు.

అల్లాహ్ మనల్ని తన ప్రియమైన సేవకులుగా - అల్లాహ్ యొక్క నిజమైన ప్రేమికులుగా - మారేలా అనుగ్రహించుగాకా!.

ప్రజలకు తెలిసినట్లుగా, కొత్త సంవత్సరం నిన్న ప్రారంభమైంది. ప్రజలు ఒకరి కొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు కూడా తెలుపుకుంటున్నారు. ఈ సంవత్సరం మనకు లెక్కలేనన్ని ఆశీర్వాదాలను తీసుకురావాలని ప్రార్థిద్దాం. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ విరోధుల మరియు శత్రువుల కుతంత్రాలను పూర్తిగా నాశనం చేయుగాకా!. ఆయన జమాత్‌కు మునుపటి కంటే ఎక్కువగా విజయాన్ని, పురోగతిని ప్రసాదించుగాకా!. పాకిస్తాన్ బయట, ముఖ్యంగా స్వేచ్ఛను అనుభవిస్తూ నూతన సంవత్సరపు ఆనందాన్ని అనుభవిస్తున్న దేశాలలో నివసిస్తున్న మనమందరం, పాకిస్తాన్‌లోని ప్రజలు కూడా నూతన సంవత్సరాన్ని జరుపుకుంటున్నారు. కానీ ఇటువంటి సమయంలో, తమ విశ్వాసం కారణంగా ప్రస్తుతం ఖైదు చేయబడిన మీ తోటి సోదరులను మీ ప్రార్థనలలో స్మరించుకోండి.

ఇటీవల నేను యావజ్జీవ కారాగార శిక్షకు గురైన ముబారక్ సాని సాహిబ్ ఉదంతం గురించి ప్రస్తావించాను; ఇంకా ఇతరులు కూడా ఖైదు చేయబడి ఉన్నారు. వారు అనుభవిస్తున్న పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ, నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్నప్పుడు వారు సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు తమ కృతజ్ఞతను తెలియజేస్తున్నారు; వారు ఒక్క ఫిర్యాదు మాట కూడా పలకడం లేదు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ప్రీతిని పొందడం కోసం, వారు ఇనుప కఢియాలను ధరించి ఉన్నారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారి విడుదలకు మార్గాన్ని త్వరితగతిన కల్పించుగాకా!. సర్వశక్తిమంతుడైన అల్లాహ్, మనకు, తమ విశ్వాసం కారణంగా ఖైదు చేయబడిన వారికి, మరియు కష్టాలను అనుభవిస్తున్న వారందరికీ, తనపై ఉన్న ప్రేమను మరింతగా అర్థం చేసుకునే శక్తిని ప్రసాదించుగాకా!. మనం ఎదుర్కొంటున్న కష్టాల కారణంగా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పట్ల మన ప్రేమ తగ్గడానికి బదులుగా, మునుపటి కంటే ఎల్లప్పుడూ మరింతగా వృద్ధి చెందుగాకా!. వారందరి కోసం ప్రార్థించండి. అణచివేతకు గురవుతున్న వారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అణచివేతకు గురైన ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛను ప్రసాదించి, వారిని అన్యాయస్థుల పట్టు నుండి విడిపించి, ప్రపంచంలో శాంతిని నెలకొల్పుగాకా!.

నమాజ్ తర్వాత, నేను కొని పరోక్ష అంత్యక్రియల నమాజ్‌ను చదివిస్తాను. మూడు పరోక్ష జనాజాలు ఉన్నాయి:

మొదటి జనాజ, ఇటీవల 90 ఏళ్ల వయసులో కన్నుమూసిన సయ్యద్ అహ్మద్ సాహిబ్ నాసిర్ గారి భార్య రెహానా బస్మా సాహిబా గారిది. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ అనుగ్రహం వల్ల, ఆమె ఒక మూసియా (మూసియా)గా ఉండేవారు. వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ముని మనవరాలు, హజ్రత్ మిర్జా సుల్తాన్ అహ్మద్ సాహిబ్ రజి గారి మనవరాలు, హజ్రత్ మిర్జా అజీజ్ అహ్మద్ సాహిబ్ రజి గారి కుమార్తె, మరియు హజ్రత్ మీర్ ఇషాఖ్ సాహిబ్ రజి గారి మనవరాలు. వివాహం తర్వాత, ఆమె తన భర్తతో కలిసి తూర్పు ఆఫ్రికాకు, కెన్యాకు వలస వెళ్లి, అక్కడ నివసించారు. ఆ సమయంలో ఆమె లజ్నా ఇమాఉల్లా ఆధ్వర్యంలో జమాత్‌లో వివిధ పరిపాలనా స్థాయిలలో పనిచేశారు. ఆమె కుమారులలో ఇద్దరు జీవిత సమర్పితులుగా ఉన్నారు: రబ్వాలోని సదర్ అంజుమన్ అహ్మదీయ్యాలో అదనపు నజీర్ ఇషాఅత్‌గా పనిచేస్తున్న సయ్యద్ తాహిర్ అహ్మద్ ఒకరు కాగా, మరియు ఆస్తుల శాఖలో పనిచేస్తున్న సయ్యద్ ముజఫర్ అహ్మద్ మరొకరు. అదే విధముగా వారి కుమార్తె, సుల్తానా సాహిబా గారు, డాక్టర్ మిర్జా సుల్తాన్ అహ్మద్ సాహిబ్‌ను వివాహం చేసుకున్నారు. మరో కుమార్తె, ఫర్హానా, మిర్జా కలీం అహ్మద్ సాహిబ్‌ను వివాహం చేసుకున్నారు. అలా ఆమే రాజకుమారులు మిర్జా వసీం అహ్మద్ సాహిబ్ గారి కోడలు.

వారు కుమారుడు, సయ్యద్ తాహిర్ అహ్మద్ గారు ఇలా తెలిపారు. ఆమెకు పవిత్ర ఖురాన్ పట్ల ప్రగాఢమైన ప్రేమ ఉండేది. మరియు దానిని క్రమం తప్పకుండా, విస్తృతంగా పఠించేవారు. ఖిలాఫత్ పట్ల ఆమెకున్న ప్రేమ, భక్తి అపారమైనవి. ఈ భావనను ఆమె పిల్లలందరూ పంచుకున్నారు. ఆమె ఆ విలువలను వారిలో కూడా నింపారు.

ఆమె కుమారుడు, అనీస్ అహ్మద్, ఇలా వ్రాశారు: ఆమె ఎల్లప్పుడూ ఇతరుల సుఖ దుఃఖాలలో పాలుపంచుకునేవారు. మేము క్రమం తప్పకుండా ఆర్థిక విరాళాలు చెల్లించామో లేదో అడిగి, త్వరగా చెల్లించమని మమ్మల్ని ప్రత్యేకంగా కోరేవారు. స్వచ్ఛంద ఉపవాసాలు పాటించమని కూడా ఆమె మాకు గుర్తు చేసేవారు.

ఆమె కుమార్తె, ఫర్హానా ఫౌజియా, ఇలా వ్రాశారు, “చిన్నప్పటి నుండి, మా అమ్మ క్రమం తప్పకుండా తహజ్జుద్ నమాజ్‌లు చేయడం నేను చూశాను. ఆమె నమాజ్‌ల విషయంలో సమయపాలన పాటించేవారు మరియు మమ్మల్ని, పిల్లలను, సమయానికి నమాజ్‌లు చేయమని ప్రోత్సహించేవారు. ఆమె తరచుగా ఖురాన్ పఠించడం వల్ల, అనేక పెద్ద అధ్యాయాలను కంఠస్థం చేశారు. ఆమె మాతో, ‘ఖురాన్‌ను బిగ్గరగా పఠించండి’ అని చెప్పేవారు. ఖురాన్‌ను లోతుగా అధ్యయనం చేయడం వల్ల, ఆమెకు దానిపై అద్భుతమైన పట్టు వచ్చింది; మేము పఠనంలో ఎప్పుడైనా పొరపాటు చేస్తే, దూరం నుండే ఆమె మమ్మల్ని సరిదిద్దేవారు. “ఆమె అత్యంత ఆతిథ్యశీలి,” అని ఆమె వ్రాశారు. “ఆధునిక సౌకర్యాలు లేని పూర్వ కాలంలో, శీతాకాలంలో బాయిలర్ నుండి వేడినీరు సులభంగా లభించనప్పుడు, అతిథులు వజూ (శుద్ధి) చేసుకోవడానికి వీలుగా ఆమె స్వయంగా తెల్లవారుజామున నీటిని వేడి చేసేవారు. ఆమె భర్త, సయ్యద్ అహ్మద్ సాహిబ్ హజ్రత్ మీర్ ముహమ్మద్ ఇస్మాయిల్ సాహిబ్ రజి కుమారుడు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ గారికి స్నేహితుడు.” హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ (రహ్మ) గారు ప్రయాణ సమయంలో అప్పుడప్పుడు వారి ఇంట్లో బస చేసేవారు. ఉదయాన్నే వజూ కోసం ఆమె ఎల్లప్పుడూ వారికి వేడినీరు సిద్ధం చేసి ఉంచేవారని వారు స్వయంగా గుర్తుచేసుకున్నారు. ఆమెకు ఇబ్బంది కలగకూడదని తానే స్వయంగా నీటిని వేడి చేసుకోవడానికి ఒకసారి చాలా తొందరగా నిద్రలేవాలని అనుకున్నానని, కానీ నిద్రలేచే సరికి ఆమె అప్పటికే వారి కోసం వేడినీళ్లు సిద్ధం చేసి ఉంచారని వారు చెప్పారు. వారు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నప్పటికీ, తన కుటుంబాన్ని గొప్ప గౌరవంతో, క్రమశిక్షణతో నిర్వహించారు.

ఇంతకుముందు చెప్పినట్లుగా, ఆమె మొదట కెన్యాలో నివసించారు, కానీ



హ[్రజత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ (రహ్మ) ఆదేశం మేరకు, ఆ కుటుంబం పాకిస్తాన్‌కు తిరిగి వచ్చింది. అక్కడి పరిస్థితులు మునుపటిలా లేనప్పటికీ, ఆమె తన సమయాన్ని సంతోషంగా, సహనంతో గడిపారు.

ఆమె సోదరి, అతీకా ఫర్జానా ఇలా వ్రాసారు. ఆమెకు జమాత్ పట్ల ప్రగాఢమైన భక్తి ఉండేదని, దానికి వ్యతిరేకంగా ఒక్క మాట కూడా వినడానికి ఆమె సహించలేక పోయేవారు. మరో సోదరి, దుర్ర్-ఎ-షహ్వార్ దుర్దానా, ఆమెకు అలారం అవసరం లేకుండానే తహజ్జుద్ కోసం నిద్రలేచే అలవాటు ఉండేదని రాశారు. "నా ఐదుగురు కుమార్తెల వివాహాల గురించి నేను ఆందోళన చెందుతున్నప్పుడు," ఆమె అన్నారు, "చింతించవద్దని, అల్లాహ్ అన్నీ ఏర్పాటు చేస్తాడని నా సోదరి నాకు చెప్పేవారు మరియు నిజంగానే అల్లాహ్ సహాయం చేశాడు." ఆమెను సహన వంతురాలిగా, కృతజ్ఞత గల వ్యక్తిగా, మరియు ధైర్యంతో నిండిన వ్యక్తిగా వర్ణించారు.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆమెను మన్నించుగాకా!, కరుణించుగాకా!.

తరువాత ప్రస్తావన గౌరవనీయురాలైన ఇఫత్ హలీమ్ సాహిబా గారిది. ఈమె లైబీరియా మాజీ సదర్ లజ్నా ఇమాయిల్లా. ఈమె లైబీరియాలోని మోన్రోవియాలో ఉన్న క్లినిక్‌కు ఇన్‌చార్జిగా, జీవిత సమర్పితుడైన డాక్టర్ అబ్దుల్ హలీమ్ సాహిబ్ గారి భార్య. ఆమె అనారోగ్యానికి గురై చికిత్స కోసం హాలండ్‌కు వెళ్లారు. ఆమె డిసెంబర్ 21న, 59 సంవత్సరాల వయస్సులో కన్నుమూశారు.
ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయవల్ల, ఈమె తన సంపదలో మూడవ వంతును సమర్పించిన ఒక మూసియా (ఆరాధకురాలు). ఆమె ముత్తాత, గౌరవనీయులైన ముహమ్మద్ అలీ సాహిబ్ ద్వారా ఆమె కుటుంబంలో అహ్మదీయత్ స్థాపించబడింది. ఆయన హ[్రజత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారి చేతుల మీదుగా బైఅత్ చేశారు. 2004 జూలైలో, ఆమె తన భర్తతో కలిసి లైబీరియాకు వెళ్లారు. ఆమె అక్కడ 21 సంవత్సరాలు గడిపారు, ఆ సమయంలో ఆమె రెండు లేదా మూడు సందర్భాలలో సదర్ లజ్నా ఇమాయిల్లాగా సేవ చేశారు. ఆమె మరణించే సమయానికి కూడా సదర్ లజ్నా ఇమాయిల్లాగా సేవ చేస్తూనే ఉన్నారు.

ఆమె తెల్లవారుజామున నమాజ్ తహజ్జుద్‌ను అంకితభావంతో చేసేవారు. క్రమం తప్పకుండా ఉపవాసాలు పాటించేవారు, పవిత్ర ఖురాన్ పఠనంలో నిలకడగా ఉండేవారు, మరియు ఖిలాఫత్ పట్ల గాఢమైన అనుబంధాన్ని కలిగి, దాని పట్ల అపారమైన ప్రేమ మరియు విధేయతను కనబరిచేవారు. ఆమె తన పరిపాలనా బాధ్యతలను గొప్ప చిత్తశుద్ధితో నెరవేర్చారు. ఆమె ఆర్థిక త్యాగాలు చేయడంలో ముందుండేవారు మరియు ఉదారంగా దానధర్మాలు చేసేవారు. ఆమె ఆతిథ్యం, ఆప్యాయత, ఉత్తమ నైతిక విలువలు మరియు బాధల్లో ఉన్నవారికి సేవ చేయాలనే హృదయపూర్వక అభిరుచికి ప్రసిద్ధి చెందారు. ఆమె నిజంగా ఒక సద్గుణవంతురాలు. ఆమె స్వయంగా గొప్ప భక్తిశ్రద్ధలతో పవిత్ర ఖురాన్‌ను పఠించడమే కాకుండా, లజ్నా కోసం ప్రత్యేక తరగతులను ఏర్పాటు చేసి, పిల్లలకు పవిత్ర ఖురాన్‌ను బోధించేవారు, వారి "ఆమీన్" కార్యక్రమాలను కూడా నిర్వహించేవారు. ఆతిథ్యం ఇవ్వడం ఆమె గుణంలో ఒక విశిష్టమైన లక్షణం. అతిథులు ఆమె ఇంట్లో ఒకటి రెండు రోజులు మాత్రమే కాకుండా, తరచుగా చాలా రోజుల పాటు బస చేసేవారు, మరియు ఆమె వారిని మనస్ఫూర్తిగా ఆదరించేవారు. రంజాన్ మాసంలో, ఆమె క్రమం తప్పకుండా నిరుపేదల కోసం సహెరి (ఉపవాసానికి ముందు తెల్లవారు జామున భోజనాన్ని) మరియు ఇఫ్తారి (ఉపవాస విరమణ భోజనాన్ని) ఏర్పాటు చేసేవారు. ఆమెకు తెలిసిన ప్రతి ఒక్కరూ ఆమెలోని ఈ గుణాన్ని ఎంతో ఆప్యాయంగా ప్రస్తావించేవారు.

స్థానిక లజ్నా అధ్యక్షురాలు, అరిఫా సాహిబా, ఆమె నమాజ్‌లు ఆచరించే తీరు ఆదర్శప్రాయమని చెబుతారు. ఆమె ఇంటికి వెళ్ళే అవకాశం దొరికినప్పుడల్లా, ఆమె నమాజ్‌లు చేసే విషయంలో సమయపాలనను గమనించానని, ఉదాహరణకు, పనులు జరుగుతున్నప్పుడు నమాజ్ సమయం వస్తే, ఆమె, "ముందు మనం నమాజ్ చేద్దాం; ఆ తర్వాతే పని కొనసాగిద్దాం" అని చెప్పేవారని ఆమె పేర్కొన్నారు. ముందు పని పూర్తి చేసి, ఆ తర్వాత నమాజ్ చేసే వైఖరి ఆమెలో ఎన్నడూ లేదు; దానికి బదులుగా, ఏ ఇతర పని కన్నా ముందు నమాజ్‌కే ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇచ్చేవారు.

అదేవిధంగా, అక్కడి మిషనరీ అయిన ఫరూఖ్ షబీర్ సాహిబ్ ఇలా వ్రాసారు. "ఇఫత్ హలీమ్ సాహిబా గారి వ్యక్తిత్వాన్ని కొన్ని మాటల్లో వర్ణించాలంటే, ఆమె అహ్మదీయత్ యొక్క నిజమైన స్వరూపం అని చెప్పడం సరిపోతుంది."

అదేవిధంగా, స్థానిక లైబీరియన్ మిషనరీ అయిన మోమో క్రోమా సాహిబ్ ఇలా వ్రాసారు. , "ఆమెను కలవడానికి, ఆమెతో మాట్లాడటానికి నాకు ఎన్నో అవకాశాలు లభించాయి. ప్రతిసారీ, తన పిల్లలపై అపరిమితమైన ప్రేమ కలిగిన ఒక తల్లితో మాట్లాడుతున్నట్లుగా నాకు అనిపించేది." ఆమెకు సొంత పిల్లలు లేరు. ఆమెకు భర్త, ఇద్దరు దత్తపుత్రులు ఉన్నారు. వారిలో ఒకరు ఆమె భర్త సోదరుడి కుమార్తె, ఆమెను ఆమె చేరదీసి పెంచింది; ఆమెకు ఇప్పుడు 14 ఏళ్లు, ప్రస్తుతం చదువుకుంటోంది. మరొకరు లైబీరియన్ బాలుడు, అహ్మద్ మస్రూర్ సింగ్‌బా. అతడిని ఆమె చాలా చిన్న వయసులోనే దత్తత తీసుకుని, తన సొంత బిడ్డలా పెంచి, చదివించింది కూడా. అతను ప్రస్తుతం జామియా అహ్మదీయ ఇంటర్నేషనల్ ఘనాలో ఆరవ సంవత్సరం విద్యార్థిగా ఉన్నాడు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ పిల్లల కోసం ఆమె చేసే ప్రార్థనలను స్వీకరించి, ఆమెను మన్నించుగాకా!, కరుణించుగాకా!.

మూడవ ప్రస్తావన ఈజిప్టుకు చెందిన గౌరవనీయులైన అబ్దుల్ అలీమ్ అల్-బర్బరీ సాహిబ్ గారిది, ఆయన కూడా ఇటీవల 64 సంవత్సరాల వయస్సులో కన్నుమూశారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. దివంగతుడు ఒక ధర్మనిష్ఠ గల, నిష్కపటమైన మరియు భక్తిశ్రద్ధలు గల అహ్మదీ. అల్లాహ్ దయవల్ల, ఆయన భార్య మరియు కుమార్తె అహ్మదీయులే. ఆయన భార్య ఇలా వ్రాశారు, "నా భర్త సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను ఎంతగా ప్రేమించేవారంటే, కేవలం ఆయనను స్మరించుకోవడానికే ఆయన సృష్టించబడ్డారేమో అనిపించేది. ఆయన ఉత్తమమైన నడవడిక గల వ్యక్తి మరియు ఎవరినీ ఎప్పుడూ చెడుగా మాట్లాడలేదు." ఆమె ఇలా అంటుంది, "మా 31 సంవత్సరాల వైవాహిక జీవితంలో, ఆయన నాకు ఎన్నడూ ఎలాంటి బాధ కలిగించలేదు. పైగా, ఆయన ఒక ఆదర్శప్రాయమైన మరియు సద్గుణవంతుడైన భర్త."

2008లో ఎంటిఏ అల్-అరబియా చూసిన తర్వాత అబ్దుల్ అలీమ్ సాహిబ్ మరియు అతని కుమార్తె ఇద్దరూ అహ్మదీయత్‌ను స్వీకరించారు. అతని భార్య ఇలా రాసింది, "నేను ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించాను మరియు నా కుటుంబాన్ని కూడా ఈ వ్యతిరేకతలో భాగం చేసి, అతనికి అనేక ఇబ్బందులు కలిగించాను. అయినప్పటికీ తండ్రీ కూతుళ్లిద్దరూ సహనంతో ఉన్నారు. ఒకరోజు, నమాజ్ తర్వాత, నా భర్త నా గురించి పదేపదే ఇలా ప్రార్థిస్తూ ఉండటం విన్నాను: 'ఓ ప్రభూ, నా భార్యకు మార్గనిర్దేశం చేయి లేదా ఆమెను నా నుండి దూరం చేయి.'" ఆమె ఇలా రాసింది, "ఈ ప్రార్థన నన్ను తీవ్రంగా కదిలించింది; అయినప్పటికీ, నేను ఈ విషయాన్ని అతనికి చెప్పలేదు. నేను ప్రార్థన కొనసాగించాను, మరియు ఒక నెల తర్వాత, అల్లాహ్ దయవల్ల, నాకు హృదయ సంతృప్తి మరియు అహ్మదీయత్‌ను స్వీకరించే అవకాశం లభించింది." తమకు మార్గదర్శకత్వం లభించడం లేదని చెప్పేవారు తెలుసుకోవాలి, అల్లాహ్ సర్వశక్తిమంతుడు చిత్తశుద్ధితో దానిని కోరేవారికి తప్పకుండా మార్గనిర్దేశం చేస్తాడు.

అబ్దుల్ అలీమ్ సాహిబ్ అహ్మదీయత్‌ను స్వీకరించిన తరువాత, ఆయన సోదరులు ఆయనను తీవ్రంగా వ్యతిరేకించారు, అయినప్పటికీ ఆయన తన విశ్వాసంలో స్థిరంగా నిలిచారు. ఆయన సోదరులు ఆయనను అహ్మదీయత్ నుండి దూరం చేయడానికి ఒక ప్రసిద్ధ మత గురువును కూడా తీసుకువచ్చారు, కానీ ఆ గురువు విఫలమయ్యారు. అబ్దుల్ అలీమ్ సాహిబ్ భార్య ఇలా వ్రాశారు, "నా భర్త, తనదైన ప్రత్యేక శైలిలో, అతనికి ఒకే ఒక్క సమాధానం ఇచ్చారు: హ[్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్యం నాకు ఎంత స్పష్టంగా ఉందంటే మరియు నా హృదయంలో ఎంత దృఢంగా పాతుకు పోయిందంటే, నేను నా విశ్వాసం నుండి వైదొలగలేను, ఎందుకంటే హ[్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారానే నేను సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క నిజమైన గుర్తింపును పొందాను, దానిని నేను ఏ మూల్యం చెల్లించైనా వదులుకోలేను.'" ఇది దైవిక ప్రేమకు ఒక నిదర్శనం మరియు హ[్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దానిని ప్రజల హృదయాలలో ఎలా నింపారో తెలియజేస్తుంది.
ఆయన తన ఆరాధనలో ఎంతో కృషి చేశారు.

ఆమె ఇలా అంటుంది, "11 సంవత్సరాలుగా తీవ్రమైన అనారోగ్యంతో

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దువా ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)


Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA, TIFFIN, MEALS, CHICKEN-BIRYANI, FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

బాధపడుతున్నప్పటికీ, ఆయన దైవిక శాసనం పట్ల సహనంతో, సంతృప్తితో బాధను భరించారు. ఆయన తరచుగా, 'ఎవరైతే అల్లాహ్‌ను కలవాలని కోరుకుంటారో, అల్లాహ్ కూడా వారిని కలవడానికి ఇష్టపడతాడు' అని అనేవారు. ఆయన చివరి రోజుల్లో కూడా, 'అల్లాహ్, అల్లాహ్' అనే మాటలే ఆయన పెదవుల నుండి ప్రవహిస్తూనే ఉన్నాయి."

ఈజిప్టు జమాత్ అధ్యక్షుడు ఇలా వ్రాసారు. "ఆయనలో జమాత్ మరియు ఖిలాఫత్ పట్ల సహజమైన ప్రేమను నేను ఎల్లప్పుడూ గమనించాను. కొందరు ఆయనను కలహాలలోకి లాగడానికి ప్రయత్నించారు, కానీ ఆయన తన బైఅత్ కు దృఢంగా కట్టుబడి ఉన్నారు. ఆయన అంత్యక్రియల ప్రార్థనలో, ఆయన గ్రామం నుండి వందలాది మంది అహ్మదీయేతరులు అహ్మదీయులతో కలిసి పాల్గొన్నారు." ఆయన కుమారుడు అహ్మదీ కానప్పటికీ, ఆయన మరణానికి ముందే తన అంత్యక్రియల ప్రార్థనను అహ్మదీయులే నిర్వహించాలని ఆదేశించారు. దానికి అనుగుణంగా, జమాత్ అధ్యక్షుడు ఒక అహ్మదీయేతర మసీదులో అంత్యక్రియల ప్రార్థనను నిర్వహించారు, మరియు అందులో అహ్మదీయేతరులు పాల్గొన్నారు. పైన చెప్పినట్లుగా, అతని కుమారుడు అహ్మదీయుడు కానప్పటికీ, మంచి నడవడిక కలవాడు మరియు జమాత్ గురించి పరిశోధన చేస్తున్నాడు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మృతున్ని మన్నించుగాకా! కరుణించుగాకా!.

తాహిర్ నదీమ్ సాహిబ్ కూడా అతని గురించి వ్రాశారు. ఆయన ఇలా అంటారు, "కొన్ని సంవత్సరాల క్రితం నేను ఈజిప్టు పర్యటనలో ఉన్నప్పుడు ఆయనను కలిశాను, అక్కడ అబ్దుల్ అలీమ్ సాహిబ్ తన భార్య అహ్మదీయత్‌ను స్వీకరించిన సంఘటనను వివరించారు. ఆయన చెప్పినదేమంటే, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పై తన విశ్వాసం ఎల్లప్పుడూ దృఢంగా ఉన్నప్పటికీ, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన భార్య స్వీకరణ ద్వారా తన ప్రార్థనను అంగీకరించాడు, తద్వారా తన విశ్వాసాన్ని మరింత బలపరిచాడు. ఎందుకంటే, ఒకప్పుడు తనకు కరడుగట్టిన వ్యతిరేకిగా మారిన భార్య ఇప్పుడు ప్రతి జమాత్ సమావేశానికి తనతో పాటు రావడం, శుభ్రపరచడం, వంట చేయడం మరియు లజనాకు సంబంధించిన అన్ని పనులతో సహా జమాత్ పనులలో సంతోషంగా పాల్గొనడం ఊహించలేనంత గొప్ప విషయం."

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అతని భార్య మరియు కుమార్తె యొక్క చిత్తశుద్ధిని, విశ్వాసాన్ని నిరంతరం వృద్ధి చేయుగాకా! అతని కుమారునికి అహ్మదీయత్‌ను స్వీకరించే సామర్థ్యాన్ని ప్రసాదించుగాకా!, మరియు మృతున్ని మన్నించుగాకా!, కరుణించుగాకా!.

---

**(గత సంచికత తరువాత ) (సీరత్ మసీహ్ మౌవూద్ (అ))**

ఇంత వైభవోపేతమైన భవిష్యవాణిను ప్రకారం అరబ్ మరియు అరబ్బేతరులకు చెందిన ఏ పండితుడు, ఏ మేధావి అందుకు సమానముగా గ్రంథాన్ని రచించుటకు సహసించలేదు. వారు (అ) తమ 80కిపైగా పుస్తకాలలో ఖుర్ఆన్ కరీం యొక్క వాస్తవాలను, మహత్యములను, అద్భుతాలను, అంతర్గత అంశాలను గూర్చి ప్రస్తావించుతూ వచ్చారు. ఆయా అంశాల ఇతరుల ఏ ఒక్కరి విశ్లేషణలో మనకు కనిపించవు.

మరల వారు ఇలా తెలిపారు: నేను ఇంతకు ముందుకూడ వ్రాసాను. పవిత్ర ఖుర్ఆన్ యొక్క మహత్యములలో అధికభాగం దైవవాణుల ద్వారా నాకు తెలియజేయబడేవి. ఎలాంటి విశ్లేషణలలో కూడ వాటిని గూర్చిన ప్రస్తవనయే పేర్కొనబడలేదు. ఉదా॥ ఈ భవదీయుడికి తెలియజేయడమైన ఒక అంశంమేమనగా, ఆదం (అ) నుండి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వరకు గడిచినటు వంటి కాలం మొత్తం అల్ అసర్ అధ్యాయపు పదాల సంఖ్యను కూడినచో చంద్రుని లెక్కల ప్రకారం చంద్ర కాలం ప్రకారంగా నాకు తెలుపబడింది. అనగా 4740 సంవత్సరాల కాలం. పవిత్ర ఖుర్ఆన్ యొక్క ఇంత సూక్ష్మమైన మహత్యమును గూర్చి ఏ విశ్లేషణలో ఉన్నదో మీరు చెప్పండి?. "

(ఇజాలే అవ్‌హాం, రూహానీ ఖజాయిన్ సంపుటి 3, పుట 258)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణకు ముందు పవిత్ర ఖుర్ఆన్‌ను గూర్చి పవిత్ర ఖుర్ఆన్ యొక్క కొన్ని సూక్తులు రద్దు చేయబడినవి, మరి కొన్ని సూక్తులు రద్దుచేయబడాలి అనే అభిప్రాయం ముసల్మానులలో ఉండేది. అలా రద్దు చేయబడాలనే సూక్తులు ముసల్మానుల దృష్టిలో 500 వరకు ఉండేవి. సాధ్యమైనంత వరకు ఉలమాలు వాటిని ఇతర సూక్తులతో జోడించి వాటి సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేశారు. వారు వారి ప్రయత్నంలో చాలా వరకు సఫలీకృతులైనారు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణ సమయం వరకు ఈ సమస్య పూర్తిగా పరిష్కరించబడలేదు. చివరికి ఉలమాలు 5 సూక్తులు రద్దు చేయబడునవి అనే స్థాయికి చేరుకున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరించి ఈ సమస్యను పూర్తిగా పరిష్కరించారు.

ఈ క్రమంలోనే వారు ఇలా తెలిపారు:

" మేము ఈ అంశంపై ఎంతో పటిష్టమైన విశ్వాసాన్ని కల్గియున్నాము. పవిత్రఖుర్ఆన్ ఆకాశం నుండి అవతరించునట్టి చివరి దైవ గ్రంథం. దాని ఏ చుక్క, బింధువు, ఆదేశాలు, పదాలు, హద్దులు, ఆజ్ఞాలు ఏవియును హెచ్చించబడవు, ఏవియును తగ్గించబడవు. అదే విధముగా నేడు పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాలు తగ్గించబడు, జోడించబడు, ఆదేశాలను మార్చునట్టి, పరివర్తనం చెందును అని తెల్పు ఏ వాణి కూడ అది దైవం నుండి అవతరించిన కాదని నేను తెల్పుచున్నాను. ఒకవేళ ఎవరైనా అలా ఆలోచించినచో మన దృష్టిలో వారు విశ్వాసుల జమాఅత్ నుండి బహిష్కరించ బడువారు, అవిశ్వాసులు, ద్రోహులు అనబడుతారు. "

(ఇజాలే అవ్‌హాం, భాగం 1, పుట 170)

హజ్రత్ మియాం అబ్దుల్లాహ్ సన్నూరీ రజి గారి ఒక ఉల్లేఖనం గలదు. వారు ఇలా తెలిపారు:

"ఒకసారి నేను హజ్రత్ గారితో ఇలా విన్నవించుకున్నాను. హుజూర్ నేను ఖాదియాన్‌కు వచ్చినప్పుడు ఇతర అంశంలో అంతగా ప్రత్యేకత కనిపించకున్నా కూడ ఇక్కడికి వచ్చినప్పుడు మాత్రం అప్పుడప్పుడు కొన్ని సూక్తులకు క్రొత్త భావాలు వ్యక్తమవుతుండాన్ని నేను గ్రహించాను. అంతేగాకా నా మనస్సులో భావాల ఒక మూటను కట్టి దానిపై విసిరి వేసినట్లుగా అనిపిస్తుంది. అప్పుడు హజ్రత్ గారు ఇలా సమాధానం ఇచ్చారు. పవిత్ర ఖుర్ఆన్ యొక్క అవగాహనతోనే నన్ను అవతరింపజేయడం జరిగింది. ఆ సేవయే నా బాధ్యతగా నిర్ణయించబడింది. కావున నాతో సాన్నిహిత్యంగా ఉండడం వలన ఇలాంటి ప్రయోజనాలే కల్గుతాయి. "

(సీరతుల్ మహ్దీ, భాగం 1, పుట 90)

ఇప్పుడు నేను హుజూర్ అలైహిస్సలాం గారి జీవిత చరిత్రలో పవిత్ర ఖుర్ఆన్ పట్ల వారికి ఉన్నటు వంటి అభిమానం అనే అంశంను గూర్చి నేను మీ ముందు ప్రస్తావించుతాను. హజ్రత్ మసీహ్ మౌవూద్: అలైహిస్సలాం తమ పావనమైన పద్యంలో ఇలా తెలిపారు:

దిల్‌మే యహీ హై హర్‌దం తేరా సహీఫా చూమూ
ఖుర్ఆన్‌కే గిర్దుగూము కాబా మేరా యహీ హై.

ఖుర్ఆన్ మజీద్ దైవ గ్రంథం కావడం వలన హుజూర్ అలైహిస్సలాంకు దాని పట్ల స్వచ్ఛమైన, స్వాభావికమైన అభిమానం ఉండేది. దాని అసాధారణమైన అర్థాలు మరియు బాహిర్గతమైన ఉపకారిగా ఉండడం వలన వారి(అ)కు చాలా ప్రేమ ఉండేది. పైన పేర్కొన్న ఆ పద్యం ద్వారా తెలియునదేమనగా, ఓ నా ఆకాశ నాయకుడా! నీ వైపు నుండి వచ్చినటు వంటి ఈ పవిత్రమైన పత్రాల వలన పదే పదే వాటిని ముద్దాడే మరియు వాటి చుట్టూ ప్రదక్షణలు చేయడానికి నా మనస్స తహతహలాడుతుంది. వారు (అ) పవిత్ర ఖుర్ఆన్ యొక్క అసాధారణమైన అర్థాలు మరియు బహిర్గతమైన ఉపకారణములను గూర్చి ఇలా తెలిపారు:

" నిశ్చయముగా తెలుసుకోండి ఏ విధముగానైతే కన్నులు లేకుండా మనం చూడలేమో, చెవులు లేకుండా వినలేమో, నాలుక లేకుండా మాట్లాడలేమో అదే విధముగా పవిత్ర ఖుర్ఆన్ లేకుండా ఆ ప్రియమైన ప్రియుడి ముఖమును కూడ చూడలేము. నేను యవ్వనంలో ఉండేవాడిని, ఇప్పుడు నేను వృద్ధుడిని అయినాను, ఈ పవిత్రమైన చెలిమ లేకుండా ఇంతటి స్పష్టమైన విజ్ఞానమును త్రాగినట్లుగా మరెవరిని చూడలేదు. (ఇస్లాం ఉసూల్‌కీ ఫిలాసఫి, రూహానీ ఖజాయిన్ సంపుటి 10, పుట 442). **(12వ పేజీలో చదువుము)**

| **అహాదీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజులుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)***

| **అహాదీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu,***

**(1వ పేజి తరువాత తఫ్సీర్)**

మరల మీరు అవిధేయతను చూపించెదరు. రెండవసారి మీకు దైవశిక్ష విధించబడుతుంది. ఆ తరువాత మీరు వెలివేయబడుదురు. చివరికి మిమ్ములను పోలిన జాతికి చెందిన రెండవ వినాశనంను గూర్చిన తెల్పిన సమయం వచ్చినప్పుడు, అప్పుడు వివిధ దేశాలలో ఉన్నటు వంటి మిమ్ములను మరల ఏకం చేసి వాగ్దానం చేయబడిన భూమిలోకి తీసుకవచ్చును.

ఈ సూక్తి ద్వారా స్పష్టముగా తెలియునదేమనగా, ఈ ఆధ్యాయపు ప్రారంభంలో ఏ విధముగానైతే బనీ ఇస్రాయిలీలపై రెండు దఫాల వినాశనాలు విధించబడుతాయని తెల్పడం జరిగిందో, అదే విధముగా ముసల్మానులకు కూడ రెండు దఫాల వినాశనాలను గూర్చి తెల్పడం జరిగింది. ఎందుకనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను మూసా (అ)కు ప్రతిరూప ప్రవక్తగా పేర్కొన్నట్లుగా, ముసల్మానులను బనీ ఇస్రాయీలీల ప్రతిరూప సమాజంగా పేర్కొనడం జరిగింది. ఇందుకు ఆధారమేమనగా, ఈ అధ్యాయపు ప్రారంభంలో రెండు వాగ్దానాల, రెండు దైవశిక్షల ప్రస్తావన గలదు. ఒక వాగ్దానం బాబుల్‌కు చెందిన బక్తేనసర్ షా కాలంలో పూర్తి గావించబడింది. రెండవ వాగ్దానం రోమ్‌కు చెందిన టైటష్ షా కాలంలో పూర్తి గావించబడింది. (ఈ అధ్యాయపు మొదటి రుకూలో చూడండి). ఈ రెండు వాగ్దానాలలో బనీ ఇస్రాయీలీలను ఏకం చేయు ప్రస్తావనలేదు. నిజానికి వారి చెడిపోవు స్థితిని గూర్చిన ప్రస్తావన గలదు. అందుకు భిన్నముగా చూసినచో ఈ సూక్తిలో రెండవ వాగ్దాన సమయంలో బనీ ఇస్రాయీలీలను మరల వాగ్దాన భూమిలోకి తీసుకరావడంను గూర్చిన ప్రస్తావన గలదు. దీని ద్వార తెలియునదేమనగా, ఈ రెండవ వాగ్దానం వేరొకరికి చెందినది. ఈ రెండవ వాగ్దానంతో తెలియునదేమనగా ఈ రెండవ వాగ్దానంతో పాటు ఏదో మొదటి వాగ్దానం కూడ ఉన్నది. ఇప్పుడు మనం పరిశోధనత్మాక దృష్టితో చూద్దాం!. ఈ రెండు వాగ్దానాల ప్రస్తావన ఖుర్ఆన్ కరీంలో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను మూసా (అ)కు ప్రతిరూప ప్రవక్తగా పేర్కొను సందర్భమును గూర్చి ప్రస్తావించడం జరిగింది. అదే విధముగా ఫాతిహా అధ్యాయంలో ముసల్మానులకు చెందిన ఒక భాగంను గూర్చి వారు గ్రంథమును పొందిన వారి అడుగుజాడులో నడిచెదరని తెల్పబడింది. కావున మనం ఈ రెండు అంశాలను జోడించి చూసినచో, బనీ ఇస్రాయీలీల వలే ముసల్మానుల కొరకు కూడ రెండు శిక్షాపూర్వక వాగ్దానాలు చేయబడ్డాయనే ఫలితం కనిపిస్తుంది. మరియు ఇచట వఅదుల్ ఆఖిరతు అనగా ముసల్మానులకు చెందిన రెండవ శిక్షాత్మక వాగ్దానం అని అర్థం. దీని ద్వార తెలియజేయు విషయమేమనగా, ముసల్మానులపై ఈ శిక్షాత్మక సమయం వచ్చినప్పుడు రెండవసారి వాగ్దానం చేయబడిన భూమి కొంత కాలం వరకు ముసల్మానుల నుండి దూరం చేయబడుతుంది. అప్పుడు అల్లాహ్ తాలా మరల మిమ్ములను ఈ వాగ్దాన భూమిలోకి తీసుకవచ్చును. కావున ఒక్కసారి పరిశీలించి చూడుము. అదే విధముగా సంభవించినది. ఏ విధముగానైతే బక్తేనసర్ కాలంలో మొదటి సారిగా వాగ్దాన భూమి యూదుల నుండి దూరమైనట్లుగానే, క్రైస్తవుల మత యుద్ధాల సమయంలో ఈ భూమి ముసల్మానుల చేతిలో నుండి జారిపోయింది. (ది ఇన్‌సైక్లోపీడియా బ్రిటెనికా, క్రూసేడ్ పదంను అనుసరించి) మరల మూసా అలైహిస్సలాం తరువాత 1300 సంవత్సరాలకు హజ్రత్ మసీహ్ (ఏసుక్రీస్తు) సిలువ ఘటన జరిగింది. వారు ఆ దేశ ప్రజల కోసం మృతి చెందారని చెప్పుకోవడం జరుగుతుంది. ఆ సమయంలో కూడ బనీ ఇస్రాయీలీలను మరల వాగ్దానం భూమి నుండి వెల్లగొట్టడం జరిగింది. అదే విధముగా నేటి కాలంలో అనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన ఇంత కాలం తరువాత అట్టి వాగ్దాన భూమి నుండి ముసల్మానుల అధికారం చేజారిపోసాగింది. ఖుర్ఆన్ కరీం తెల్పినట్లుగా ముసల్మానులకు విధించబడిన ఈ రెండవ శిక్ష కారణంగా యూదులు మరల వాగ్దాన భూమిలోకి ప్రవేశించుటకు అవకాశం లభించింది.

మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి అన్బియా అధ్యాయానికి చెందిన 107వ సూక్తి "ఇన్న ఫీ హాజ లబలాఘన్ ల్లి ఖౌమిన్ అబిదీన్" ను విశ్లేషిస్తూ ఇలా పేర్కొన్నారు. దేవుడు ఇలా తెలిపాడు. మేము జబూర్‌లో కొన్ని నిబంధనలను పేర్కొన తరువాత " మా పవిత్ర దాసులే వాగ్దాన భూమికి వారసులు" అని లిఖించాము. ఇందులో ప్రార్థనభరిత దాసుల కొరకు ఒక సందేశం గలదు. మరియు మేము నిన్ను ప్రపంచం మొత్తానికి కరుణామయుడిగా అవతరింపజేశాము. దీని అర్థమేమనగా, కేవలం దేవుని పవిత్ర దాసులే వాగ్దాన భూమిలో నివసించెదరు అని బైబిల్‌లో ఉన్నటు వంటి ఈ భవిష్యవాణిని మరియు ఈ సమయంలో బనీ ఇస్రాయీలీలు ఆ దేశంపై ఆధిపత్యాన్ని కల్గియుండడాన్ని చూసి ఎవరు కూడ మోసపోకూడదు. ఎందుకనగా, ఒకవేళ ఏదేని సమయంలో (దేవుని పవిత్ర దాసులు, ఈ దేశాన్ని) చేజార్చుకున్న కూడ మరల దేవుని పవిత్ర దాసులు ఈ దేశాన్ని జయించెదరు అనే సంకేతం ఈ భవిష్యవాణిలో గలదు. అందుకే ప్రార్థనభరిత దాసుల కొరకు ఇందులో ఒక సందేశం గలదు అని తెల్పడం జరిగింది. అనగా ముసల్మానులను నీవు హెచ్చరించుము!. అదేమనగా వారికి ఇలా తెలియజేయుము. ఒకానొక సమయంలో బనీ ఇస్రాయీలీలు ఈ దేశాన్ని ఆక్రమించెదరు. అందుకే ఇచట ప్రార్థన భరిత దాసులు అనే పదం దావూద్ (అ) గారి భవిష్యవాణిని సూచించడానికి ఉపయోగించడం జరిగింది. ఆపై నా దాసులకు జాగ్రతగా ఉండమని చెప్పుము. ఒకవేళ మీరు ఏదేని సమయంలో దేవుని భక్తిపారవశంలో బలహీనతలను చూపినచో అప్పుడు అల్లాహ్ తాలా యూదులను ఈ దేశంలోకి తీసుకవచ్చును. ఆ సమయంలో ముసల్మానులు మరల తమ భక్తి పారవశంను పెంచుకొనుటకు ప్రయత్నించవలెను. ఫలితముగా మరల వారు అధికత్యను సాధించెదరు. మరియు వారు గుర్తుంచుకోవలసిన మరొక విషయమేమనగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్ని యుగాలకు కరుణామయుడే. బనీ ఇస్రాయీలీలు వాగ్దాన భూమి (ఫలస్తీనాను) ఆధీనపర్చుకున్నంత మాత్రమున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శకం (కరుణాప్రపూర్ణ కాలం) ముగిసిపోదు. నిజం చెప్పదలచినచో ఆ తరువాత కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శకం (కరుణాప్రపూర్ణ కాలం) కొనసాగుతూనే ఉంటుంది. అందుకే నిరాశ చెందవద్దు. దేవుని కరుణా మరల ఉప్పొంగినప్పుడు ముసల్మానులు మరల ఫలస్తీనాను (వాగ్దానభూమిని) జయించెదరు.

**(తఫ్సీరే కబీర్ సంపుటి 4, బనీ ఇస్రాయిల్ అధ్యాయం, 105వ సూక్తి)**
**(తఫ్సీరే కబీర్ సంపుటి 5, అన్బియా అధ్యాయం , 106వ సూక్తి)**

---

(2వ పేజి తరువాత) ఒకవేళ నేను అవతరించి ఉండకపోయినచో మీరు చేసే తప్పిదానికి ఏదో ఒక సాకు స్వీకరించి ఉండేది. కాని ఇప్పుడు నేను అవతరించాను. మీరు వాగ్దానపు రోజును వీక్షించారు. అందుకే ఇకపై మతపరమైన ప్రయోజనాల కోసం ఖడ్గాన్ని ఎత్తేవారి ఏసాకును దేవుడు స్వీకరించడు. కన్నులు గల వ్యక్తి అహదీస్‌లను అధ్యాయం చేయగలడు, ఖుర్ఆన్‌ను పరిశీలించవచ్చును. ఆపై నేటి కాలంలో అత్యధిక క్యూరులు చేపట్టునట్టి ఈ జిహాద్ ఇస్లామీయ విధానపు జిహాద్ కాదని, నిజానికి ఇది ముసల్మానులలో వ్యాపించిన వారి తుచ్ఛ మనస్సు ప్రేరేపిత లేదా స్వర్గప్రవేశిక ఆకాంక్ష వలన చేయుచున్న అధర్మ చర్యలని అర్థం చేసుకొందురు.

మరల ఇలా తెలిపారు. "చూడండి! నేను ఒక ఆదేశాన్ని తీసుకోని మీ వద్దకు వచ్చాను. ఆ ఆదేశమేమనగా, నేటి నుండి ఖడ్గపు జిహాద్ రద్దు చేయబడుతుంది. కాని తమ మనస్సులను పవిత్ర పర్చుకొను జిహాద్ కొనసాగుతుంది. ఈ విషయాన్ని నేను నా వైపు నుండి ప్రకటించడం లేదు. నిజానికి అల్లాహ్ ఆకాంక్షకూడ ఇదియే."

**(గవర్నమెంట్ అంగ్రేజి అవుర్ జిహాద్)**

తమ ఒక పద్యములో వారు (అ) ఇలా పేర్కొన్నారు:

اب چھوڑ دو جہاد کا اے دوستو خیال
دین کیلئے حرام ہے اب جنگ اور قتال
فرما چکا ہے سید کونین مصطفیٰ
عیسیٰ مسیح کر دیگا جنگوں کا التوا
یہ حکم سن کے بھی جو لڑائی کو جائے گا
وہ کافروں سے سخت ہزیمت اٹھائے گا

**(తోహఫ గోల్డవియా పేజి 40)**

ఇక ఈ నిర్ణయంను పాఠకులపైనే వదిలి వేస్తున్నాము. మీరే స్వయముగా ఆలోచించి చెప్పండి. 1900వ సంవత్సరం తరువాత నుండి ఇమాం మహ్ది మరియు మసీహ్ మౌవూద్ హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం గారు ఖడ్గపు జిహాద్‌ను రద్దు చేస్తున్నట్లు ఆదేశాన్ని ప్రకటించారు. ఆ తరువాత ముసల్మానులు ముస్లిమేతరులకు వ్యతిరేకముగా జిహాద్ పేరుతో చేసిన ఏ ఒక్క యుద్ధంలోనైన వారు విజయాన్ని సాధించారా?. లేక ఈ యుద్ధాలను జిహాద్ పేరుతో ముసల్మానులే స్వయముగా ముసల్మానులకు వ్యతిరేకముగా చేపట్టారా?. నిజానికి ఒకరు మరొకరి తలలను నరుకున్నారు. జిహాద్ పేరుతో ఇస్లాంకు తలంపులు తెచ్చారు. ముసల్మానులను బలహీన పరిచారు. ఆలోచించండి!, అన్వేషించండి!.

బహుశా ఈ ముసల్మానులు అల్లాహ్ తాలా వైపు నుండి వచ్చిన సత్య మసీహ్ మౌవూద్ గారి బాధతప్త పిలుపును విని ఉండినచో నేడు ముసల్మానులు ముసల్మానుల రక్తాన్ని చిందించుకునేవారు కాదు. వారి మొత్తం బలాన్ని ఇస్లాం ప్రయోజనాల కోసం ఖర్చు చేసేవారు.

కావున న్యాయనిర్ణేత, ధర్మబద్ధుడి ఆదేశాల వైపు రండి!. ఇట్టి న్యాయనిర్ణేత, ధర్మ బద్ధుడి మరికొన్ని ఆదేశాలను గూర్చి ఇన్షా అల్లాహ్ తదుపరి సంచికలలో ప్రస్తావించబడును. వబిల్లాహి తౌఫీఖ్.

❁ ❁ ❁

| **వర్తమాన ఖలీఫా వాఖ్యములు** | **"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. "** **(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)** |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail:
teluguweeklybadar@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2026-2028. Vol. 11. Thursday, 16 - 23 APR 2026, Issue No 16 - 17 .

ACT.MANAGER
ATHAR AHMAD SHAMIM
Mobile. : +91 98156 39670
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

**(10వ పేజి తరువాత)**

హుజూర్ (అ) తమ పుస్తకం కిస్తియూ నూహ్‌లో పవిత్ర ఖుర్‌ఆన్‌ను శ్రద్ధతో చదవాలని, దానిని చాలా అభిమానించాలని, దాని ఆదేశాలన్నింటిని మనస్ఫూర్తిగా ఆచరించాలని ఈ విధముగా తెలిపారు:

" ఎవడేని పవిత్ర ఖుర్‌ఆన్ లోని 700 ఆదేశాలలో ఏ ఒక్క చిన్న ఆదేశమునైనా విడిచిపెట్టినచో వాడు విముక్తి ద్వారమును తన చేతులారా తనపై మూసుకొను వాడగునని నేను మీకు నిజముగా తెల్పుచున్నాను. స్వచ్ఛమైన, సంపూర్ణమైన మోక్ష మార్గములను పవిత్ర ఖుర్‌ఆన్ చూపినది. మిగిలినవన్నియు దాని ఛాయలే. కనుక మీరు ఖుర్‌ఆన్‌ను శ్రద్ధతో ఏకాగ్రతతో చదువుము. దానిని అమితముగా ప్రేమించుము. ఎంతగాననగా మీరు ఎవరిని ప్రేమించ నంతగా. ఎందుకనగా అల్లాహ్ తాలా నన్ను ఉద్దేశించి **అల్ ఖైరు కుల్లుహు ఫిల్ ఖుర్‌ఆన్** అనగా అన్ని రకాల శ్రేయస్సులు పవిత్ర ఖుర్‌ఆన్‌లో గలవని తెల్పినాడు. ఇదే సత్యము. ఇట్టి గ్రంథానికి కాకుండా మరొక దానికి ప్రాధాన్యత నిచ్చు వారిపై విచారము. మీ సాఫల్యతకు, మోక్షమునకు గల మూలాధారము పవిత్ర ఖుర్‌ఆన్‌లో గలదు. మీకు అవసరమున్న అన్ని ధార్మిక ఆవశ్యకతలు అందులో పొందుపర్చబడి ఉన్నవి. ప్రళయకాలమున మీ విశ్వాసమును ధృడపర్చునది, నిరాకరించునది కూడ పవిత్ర ఖుర్‌ఆన్‌యే. మీకు పరోక్షముగానైన మార్గదర్శనము చూపుటకు పవిత్ర ఖుర్‌ఆన్ తప్ప మరే ఇతర గ్రంథము ఆకాశము క్రింద లేదు. ఖుర్‌ఆన్ వంటి అద్భుత గ్రంథమును మీకు నొసంగి అల్లాహ్ మీకెంతో మేలు చేసినాడు. మీకు ఇవ్వబడిన గ్రంథము ఒకవేళ క్రైస్తవులకు ఇవ్వబడినచో వారు నాశనమయ్యేవారే కారని నేను మీకు సత్యాన్ని తెలుపుచున్నాను. యూదులకు తౌరాత్ బదులుగా మీకు ఇవ్వబడిన ఈ వరమును, మార్గదర్శకమును ప్రసాదించి ఉండినచో వారిలోని కొన్ని వర్గములు ప్రళయకాలమును నిరాకరించేవి కావు. కావున మీకు అనుగ్రహింపబడిన ఈ బహుమానమును గౌరవించుము. ఇది అపూర్వమైన బహుమానము, ఇదొక గొప్ప సంపత్తి. ఒకవేళ పవిత్ర ఖుర్‌ఆన్ అవతరించకపోయినచో ప్రపంచమంతయు ఒక కుళ్ళిన మాంసమువలే దుర్గంధముగా ఉండేది. పవిత్ర ఖుర్‌ఆన్ గ్రంథము ముందు ఇతర మార్గదర్శక సూత్రములన్నియు వ్యర్థమైనవే.

(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 30, ప్రచురణ రబ్వా)

హుజూర్ అలైహిస్సలాం గారి పుస్తకాలు, వాఖ్యములను పఠించినచో తెలియునట్టి విషయమేమనగా, వారు కేవలం పవిత్ర ఖుర్‌ఆన్‌ను స్వయముగా పఠించడమే కాకుండా ఇతరులకు కూడ ఖుర్‌ఆన్ మజీద్‌ను పఠించాలని, శ్రద్ధతో వినాలని పదే పదే శ్రద్ధను కల్పించేవారు. ఒకసారి ఒక వ్యక్తి హుజూర్ పవిత్ర ఖుర్‌ఆన్‌ను ఏ విధముగా పఠించాలి ? అని అడుగగా, అందుకు హుజూర్ అలైహిస్సలాం ఈ విధముగా తెలిపారు:

"పవిత్ర ఖుర్‌ఆన్‌ను శ్రద్ధతో, అర్థం చేసుకొంటూ, ఆలోచించు కుంటూ చదవాలి. హదీస్ షరీఫ్‌లో ఈ విధముగా గలదు. రుబ్బ ఖారిఇన్ యల్ అనుహూల్ ఖుర్‌ఆన్ అనగా పవిత్ర ఖుర్‌ఆన్ అనేక మంది పారాయణులను శపిస్తుంది. ఒక వ్యక్తి పవిత్ర ఖుర్‌ఆన్‌ను పారాయణం చేస్తూ, దాని ఆదేశాలను పాటించనిచో అట్టి వ్యక్తిని పవిత్ర ఖుర్‌ఆన్ శపిస్తుంది. పారాయణం చేయునప్పుడు ఖుర్‌ఆన్ కరీంలో కరుణా స్వభావ సూక్తి వచ్చినప్పుడు అక్కడ అల్లాహ్ తాలాతో కరుణను వేడుకోవలెను. ఎక్కడైన ఏదేని జాతి వినాశంను గూర్చి ప్రస్తావించబడినచో అక్కడ దేవుని శిక్షల నుండి శరణు వేడుకోవలెను. ఆదే విధముగా అర్థం చేసుకుంటూ చదవవలెను. ఆపై దానికనుగుణముగా నడుచుకోవలెను." (మల్ఫూజాత్ సంపుటి 5, పుట 157)

మరల ఇలా తెలిపారు: "ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఖుర్‌ఆన్ షరీఫ్ బాధతప్త స్థితిలో అవతరించినది. కావున మీరు కూడ బాధతప్త స్థితితోనే పారాయణం చేయండి." (మల్ఫూజాత్ సంపుటి 3, పుట 152)

హుజూర్ (అ) తమ జమాఅత్ సభ్యులను అధికముగా పవిత్ర ఖుర్‌ఆన్‌ను పారాయణం చేయమని శ్రద్ధను కల్పిస్తూ ఇలా తెలిపారు:

" ఇప్పుడు ఇతర గ్రంథాలన్నింటిని వీడి రాత్రింభవళ్ళు పవిత్ర ఖుర్‌ఆన్‌ను పారాయణం చేస్తూ ఉండుము. పవిత్ర ఖుర్‌ఆన్ పట్ల శ్రద్ధ చూపకుండా ఇతర గ్రంథాలనే రాత్రింభవళ్ళు పారాయణం చేయువారి ద్రోహులు. మన జమాఅత్ వారు పవిత్ర ఖుర్‌ఆన్‌ను శ్రద్ధతో చదవడం, మనస్ఫూర్తిగా ఆచరించడం వంటి చర్యలలో నిమగ్నం కావలెను. హదీస్‌లను ఆచరించడం వదిలి వేయండి. అహదీస్‌ల పట్ల చూపిస్తున్నంత శ్రద్ధ, ఆసక్తి పవిత్ర ఖుర్‌ఆన్ పట్ల చూపించకపోవడం చాలా దురదృష్ట కరం. నేటి కాలంలో పవిత్ర ఖుర్‌ఆన్ నే ఆయుధంగా మలుచుకున్నప్పుడే నీకు విజయం లభిస్తుంది. అట్టి తేజస్సు ముందు ఎలాంటి అంధాకారం నిలవలేదు.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 386)

నేను పవిత్ర ఖుర్‌ఆన్‌ను స్పష్టముగా ఉచ్చరించుటకై హుజూర్ నా కోసం దుఆ చేయండి. నేను స్పష్టముగా ఉచ్చరించలేక పోవుచున్నాను, నా నాలుక తిరగడం లేదు, కావున నా నాలుక తిరుగునట్లుగా దుఆ చేయండి అని ఒక వ్యక్తి విన్నవించుకున్నాడు. అందుకు హుజూర్ ఇలా తెలిపారు:

" నీవు ఓర్పుతో పవిత్ర ఖుర్‌ఆన్ పారాయణంను కొనసాగించుము. అల్లాహ్ తాలాయే నీ ఉచ్చరణను సరి చేయును. పవిత్ర ఖుర్‌ఆన్ యొక్కనొక శుభము ఏమిటనగా దాని పారాయణం వలన మానవ మేధస్సు తెరుచుకుంటుంది. నాలుకు తిరుగుతుంది. వైద్యులు కూడ అలాంటి వారికి చికిత్సగా పారాయణంనే చూసించారు. " (మల్ఫూజాత్ సంపుటి 3, పుట 105)

హుజూర్ అలైహిస్సలాంను సమీపం నుండి చూసేవారు, హుజూర్ (అ) ను కలిసేవారు, హుజూర్ (అ) పవిత్ర ఖుర్‌ఆన్‌ను అమితముగా ప్రేమించేవారని, పారాయణం చేసేవారని సాక్ష్యమిస్తున్నారు. వాటిలో నుండి కొన్ని ఉదాహరణలను మీ ముందు ప్రవేశపెడుతాను. తద్వారా వారికి పవిత్ర ఖుర్‌ఆన్ పట్ల ఎంతటి అభిమానం ఉన్నదో స్పష్టముగా అర్థమవుతుంది.

"మిర్జా దీన్ ముహమ్మద్ గారు గ్రా॥ లంగర్‌వాల్, జిల్లా గుర్దాస్ పూర్ వ్రాతపూర్వకముగా ఈ విధముగా తెలిపారు: నేను నా బాల్యం నుండి హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాంను చూస్తూ వచ్చాను. మొదటి సారిగా నేను వారిని మిర్జా గులాం ముర్తజా గారి జీవితంలో చూశాను. అప్పుడు నేను కూడ బాలుడినే, రాత్రి ఇషా నమాజ్ తరువాత వారు త్వరగా పడుకునేవారు. ఆ తరువాత రాత్రి 1 గంట ప్రాంతంలో తహజ్జుద్ కోసం మేల్కొనేవారు. తహజ్జుద్ చదివిన తరువాత పవిత్ర ఖుర్‌ఆన్ పారాయణం చేసేవారు. ఉదయం వేళ అజాన్ వినబడగానే సున్నత్‌లు ఇంట్లోనే చేసుకునే వారు. పరజ్ నమాజ్ కోసం మస్జిద్‌కు వెళ్ళి సామూహికముగా నమాజ్ సల్పేవారు. " (సీరతుల్ మహ్దీ, భాగం 3, పుట 513-514)

అదే విధముగా హజ్రత్ మిర్జా సుల్తాన్ అహ్మద్ రజి గారు ఈ విధముగా తెలిపారు: " తండ్రి గారు మూడు పుస్తకాలను పదే పదే చదివేవవానెరఋ. అనగా పవిత్ర ఖుర్‌ఆన్, మస్నవియే రోమి మరియు దలాయిలే ఖైరాత్ కొన్ని నోట్స్ కూడ వ్రాసేవారు. పవిత్ర ఖుర్‌ఆన్‌ను ఎక్కువగా పఠించేవారు. "
(సీరతుల్ మహ్దీ, భాగం 1, పుట 199)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాగ్దానం చేయుటకు ముందు ఉధ్యోగం చేయు క్రమంలో సియాల్కోట్‌లో ఉండేవారు. ఆ నాటి పరిస్థితులను గూర్చి తెల్పుచూ గౌ॥ మౌల్వీ మీర్ హసన్ సాహెబ్ సియాల్కోట్ గారు ఈ విధముగా తెలిపారు.

" హజ్రత్ మిర్జా గారు ముందు కశ్మీర్ యాc వీధిలో అది కూడ ఈ పేదవాడి ఇంటికి సమీపంలో ఉండేవారు. ఉమ్రా అనే పేరుగా ఒక కశ్మీరీయుడి ఇంట్లో అద్దెకు ఉండేవారు. ఉధ్యోగం నుండి తిరిగి వచ్చిన తరువాత పవిత్ర ఖుర్‌ఆన్ పారాయణంను అధికముగా చేసేవారు. కూర్చొని, నిలబడి, నడుస్తూ పారాయణం చేసేవారు. ధారులు కారుతుండేంతగా ఏడ్చేవారు. ఎంతభక్తితో పారాయణం చేసేవారనగా వారికి ఉదాహరణగా మరొకరు ఉండేవారు కాదు. "
(సీరతుల్ మహ్దీ భాగం 1, పుట 252)

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz